# జనవరి మాసంలో వివిధ ఉద్యాన పంటలలో
# చేపట్టవలసిన పనులు మరియు సూచనలు

**పండ్ల తోటలు :**

మామిడి చెట్లు పచ్చి పూత దశలో ఉన్నప్పుడు 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్‌కు 1 మి.లీ. డైఫెన్‌కొనజోల్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. తేలికపాటి నీటి తడులు ఇవ్వడం వలన చెట్లు త్వరగా ఒకేసారి పూతకు వస్తాయి. నీటి తడులు ఇచ్చిన వారం రోజుల తరువాత హెక్సాకొనజోల్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేయడం వలన బూడిద తెగులు ఉధృతి తగ్గించవచ్చు. చీని, నిమ్మ తోటల్లో సిఫారసు చేయబడిన ఎరువుల మోతాదులో సగ భాగం వేసుకోవాలి. బోర్డోపేస్టును చెట్ల మొదళ్లకు పూతగా పూయాలి. పేనుబంక, నల్లదోమ, తెల్ల పొలుసు పురుగులు మరియు చెదల నివారణ చర్యలు చేపట్టాలి.

**దానిమ్మ :**

దానిమ్మ పంటను ఆశించే బ్యాక్టీరియా మచ్చ తెగులు నివారణకు 10 గ్రా. కార్బెండజిమ్ మరియు 2.5 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఆంత్రక్నోస్ తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రొపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. బ్యాక్టీరియా తెగులు, కాయతొలుచు పురుగులు ఆశించిన కాయలను తీసివేసి నాశనం చేయాలి.

**అరటి :**

అరటి దుంపకుళ్ళు తెగులు ఆశించినట్లయితే తోటలకు నీటిని సరిపడా ఇవ్వాలి. తెగులు సోకిన మొక్కలను దుంపలతో సహా తీసివేసి తోట బయట చిన్న చిన్న ముక్కలుగా చేసి ఎండు తుక్కువేసి తగలబెట్టాలి. మొక్కల మొదళ్ళు దగ్గర మట్టి బాగా తడిచేలా బ్లీచింగ్ పౌడర్ (20-25 గ్రా./1 లీ. నీటికి) కలిపిన నీటితో తడపాలి. పశువుల ఎరువులో వృద్ధిపరచబడిన ట్రైకోడెర్మా, సూడోమోనాస్‌లను మొక్కల మొదళ్ల దగ్గర వేస్తే తెగులు వృద్ధి చాలా వరకు తగ్గుతుంది. తెగులు ఆశించిన భూములలో మాగిణి వరితో పంట మార్పిడి చేసుకోవాలి.

**జామ :**

జామలో తెల్ల సుడి దోమ నష్టం గమనించినట్లయితే వెంటనే డైమిథోయేట్ 30 ఇ.సి. ఏ 2 మి.లీ. లేదా ట్రైజోఫాస్ 40 ఇ.సి. ఏ 2 మి.లీ. లీటరు నీటికి జిగురు మందుతో కలిపి పిచికారీ చేసుకోవాలి.

**సపోటా :**

సపోటా ఆకు మచ్చ తెగులు నివారణకు 3.0 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పుచ్ఛ/దోస :**

పుచ్ఛ/దోస విత్తనము మొలకెత్తి 2-3 ఆకులు ఉన్నప్పుడు ఆకు ముడత పురుగు ఆశించకుండా పసుపు రంగు జిగురు ఎరలను 15-20 ఎకరాకు చొప్పన పంట ఎత్తుకు సమానంగా అమర్చాలి. ఈ పురుగు ఉధృతిని బట్టి ట్రైజోఫాస్ 40 ఇ.సి.ఏ 2 మి.లీ. లేదా అబామెక్టిన్ 1.9 ఇ.సి.ఏ 0.4 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

కూరగాయ పంటలు :

**టమాటా, వంగ :**

టమాటా, వంగ మరియు మిరప నారును ఎత్తైన నారుమడులలో పెంచాలి. విత్తే ముందు కిలో విత్తనానికి 3 గ్రా. థైరామ్ మరియు 4 గ్రా. ట్రైకోడెర్మా విరిడి పట్టించి విత్తన శుద్ధి చేయాలి.

**కంద, చేమదుంప :**

కంద, చేమదుంప పూర్తిగా తయారయిన తరువాత గునపంతో దెబ్బ తగలకుండా జాగ్రత్తగా తవ్వి నీడలో ఆరబెట్టాలి. విత్తన దుంపలను తవ్విన 4-5 రోజులలోగా కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 1 గ్రా. ను 10 లీటర్ల నీటికి కలిపి, దుంపలపై పూర్తిగా తడిచేలా పిచికారి చేసి నీడలో ఆరబెట్టి, గాలి, వెలుతురు ఉండే పొడి ప్రదేశంలో నిలువ చేయాలి.

వేసవి పంటకు ఉల్లినారు :

వేసవి పంటకు ఉల్లినారు పెంచుకోవాలి. కాప్టాన్ లేదా థైరమ్‌ను 3 గ్రా. ఒక కిలో విత్తనానికి పట్టించాలి లేదా ట్రైకోడెర్మా విరిడి 4 గ్రా. ఒక కిలో విత్తనానికి పట్టించి విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

**పూల తోటలు :**

**గులాబి :**

గులాబి తోటల్లో రసం పీల్చే పురుగుల నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్, మొగ్గ తొలిచే పురుగుల నివారణకు 3 గ్రా. కిర్బరిల్, బూడిద తెగులు నివారణకు 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడిని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మల్లె :**

మల్లె జనవరి రెండో వారం లోపు కొమ్మల కత్తిరింపు మరియు ఆకు దూయటం పూర్తి చేయాలి. నవంబరులో కత్తిరింపులు చేసిన తోటల్లో చిగుళ్లపై సూక్ష్మపోషకాలయిన జింక్ సల్ఫేట్ 2.5 గ్రా. మరియు మెగ్నీషియం 5 గ్రా. లీటరు నీటికి కలిపి పైపాటుగా పిచికారి చేయాలి.

**వేసవి బంతి :**

వేసవి బంతి సాగుకు మెదటి వారంలో నారుపోసుకుని, ఆఖరి వారంలో పొలములో నాటుకోవాలి.

**తోట పంటలు :**

**కొబ్బరి :**

కొబ్బరిపై ఆశించు నల్లముట్టె పురుగు, గానోడెర్మా తెగులు మరియు నల్లమచ్చ తెగులు ఉనికిని గమనించి నివారణకు చర్యలు చేపట్టాలి.

**జీడి మామిడి :**

జీడి మామిడి తోటలలో 'టీ' దోమ మరియు తామర పురుగులు సోకి పూత మాడినప్పుడు మరియు పూతమాడు తెగులు నివారణకు క్లోరీఫైరిఫాస్ **2.0** మి.లీ. మరియు కార్బండిజమ్ **1.0** గ్రా./లీటరు నీటికి కలిపి చెట్టంతా తడిచేటట్లు పిచికారి చేసుకోవాలి.

**తమలపాకు :**

తమలపాకులో హెక్టారుకు 50 కిలోల నత్రజని ఇచ్చు ఎరువులను యూరియా మరియు వేపపిండి రూపములో వేయాలి. ఫైటాప్తరా నివారణకు 1 శాతము బోర్డో మిశ్రమాన్ని పాదుల్లో పూర్తిగా తడిచేలా పోయాలి.

**సుగంధ ద్రవ్య పంటలు :**

మిరపలో ఎదబెట్టిన పొలాలలో ఐదవ దఫాగా, నాటిన పొలాలలో నాలుగవ దఫాగా వేయుటకు సిఫారసు చేసిన నత్రజని (హెక్టారుకు 13.కి. యూరియా) మరియు పొటాష్ (హెక్టారుకు 4. కి. మ్యూరేట్ ఆఫ్ పొటాష్) ఎరువులను వేసుకోవాలి. మన రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో ప్రస్తుతం ఉన్న వర్షాభావ లేదా బెట్ట పరిస్థితులలో రసం పీల్చే పురుగులైన తామర పురుగు తెల్లదోమ ఉధృతి ఎక్కువగా ఉంది. తద్వారా వైరస్ తెగుళ్ళ ఉధృతి ఎక్కువవడానికి ఆస్కారముంది. కాబట్టి రైతులు అప్రమత్తంగా ఉండి సూచించిన నివారణ చర్యలు చేపట్టాలి. వైరస్ సోకిన మొక్కలు గమనించిన వెంటనే పీకి నాశనం చేయాలి. కొన్ని ప్రాంతాలలో పీకిన మొక్కలు పొలం గట్ల మీద మరియు కాలువలలో వేయడం గమనించడమైనది. ఆ విధంగాగాక వాటిని నాశనం చేయాలి. జెమిని వైరస్ తెల్లదోమ వ్యాపించకుండా నివారణకు ట్రైజోఫాస్ 5% వేపగింజలు కషాయము ఒక్కటే గాని ఇతర పురుగుమందులతో కలిపి గాని పిచికారి చేయాలి. లీటరు నీటికి 1.25 మి.లీ. గాని అసిటామిప్రిడ్ 0.3 గ్రా గాని, డైఫెన్ థియోరాన్ 1.5 గ్రా గాని కలిపి పిచికారి చేయాలి. తెల్లదోమ నివారణకు పొలం గట్ల మీద మరియు పొలం లోపల కలుపు మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి. కుకుంబర్ మొజాయిక్ వైరస్ వ్యాప్తి నియంత్రణకు అవసరమయిన పేనుబంక నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా డైమిథోయేట్ 20 మి.లీ లేదా మిథైల్ డెమటాన్ 2 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. మజ్జిగ కాయల నివారణకు ఎకరానికి 500 గ్రా. కాల్షియం నైట్రేట్‌ను 2-3 సార్లు పిచికారి చేసి నివారించుకోవచ్చు.

**ధనియాలు :**

ధనియాలలో బూడిద తెగులు నివారణకు హెక్టారుకు 25కి. గంధకము పొడి చల్లుకోవాలి.
ఆలస్యముగా నాటుకున్న అల్లములో పంట సేకరణ చేపట్టాలి. గుర్తించిన మొక్కల నుండి వేరుగా అల్లం కొమ్ములు సేకరించి విత్తనము కొరకు ఉపయోగించుకోవచ్చు. పక్వము చెందిన మొక్కలను గుర్తించి మిగిలిన అన్ని మొక్కల నుండి అల్లం సేకరించాలి. విత్తనము కొరకు నిర్దేశించిన కొమ్ములను 0.3% డైథేన్ యం-45 మరియు మలాథియాన్ 0.1% మందుల మిశ్రమ ద్రావణములో 30 నిముషాలు నానబెట్టి, తదుపరి నీడలో ఆరబెట్టాలి. శుద్ధి చేసిన అల్లమును గుంతలు తీసి అందులో నిలువ చేసుకోవాలి.

**ఔషద మరియు సుగంధ పంటలు :**

1. జూన్‌లో విత్తిన అశ్వగంధ పంట కాలం పూర్తి కాగానే మొక్కలను వేర్లతో సహా పెరికి, వేర్లను శుభ్రం చేసి 7-10 సెం.మీ పొడవు కత్తిరించుకొని 7-10 రోజులు ఎండబెట్టి నిల్వ చేసుకోవాలి.
2. భూమి నుండి 15 సెం.మీ ఎత్తులో నిమ్మగడ్డి, సిట్రోనెల్ల, పామారోజా గడ్డిని కత్తిరించుకొని, కోత తరువాత ఎకరాకు 20 కిలోల యూరియా వేసి నీరు పెట్టాలి.
3. దవనం పంటకు ఎకరానికి 32 కిలోల యూరియా పై పాటుగా వేయాలి.
4. కోలియాస్ పంటను వేర్లతో సహా పెరికి, వేర్లను శుభ్రం చేసి చిన్న ముక్కలుగా కత్తిరించి 7-10 రోజులు ఎండబెట్టి నిలువ చేసుకోవాలి.

## ఫిబ్రవరి మాసంలో వివిధ ఉద్యాన పంటలలో
## చేపట్టవలసిన పనులు మరియు సూచనలు

**పండ్ల తోటలు :**

**మామిడి :**

మామిడిలో నీటి ఎద్దడి ఉన్నపుడు ఒక తేలిక పాటి తడి ద్వారా, హార్మోన్లు లోపం ఉన్నప్పడు ఎన్.ఏ.ఏ.20 పి.పి.మ్ లేదా ప్లానోఫిక్స్ 1 మి.లీ.4.5 లీటర్ల నీటిలో కలిపి బఠాని మరియు నిమ్మ సైజులో ఉన్నప్పడు పిచికారి చేయడం ద్వారా పిందెరాలుటను అరికట్టవచ్చును. తామర పురుగు, తేనె మంచు పురుగు అధికంగా ఉన్నప్పడు ఫిప్రోనిల్ లేదా హాస్టాథియాన్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**అరటి :**

అరటి గెలలోని హస్తాలు పూర్తిగా విచ్చుకున్న తర్వాత 1లీ. నీటికి 5గ్రా. పొటాషియం నైట్రేట్ (సూరేకారం) లేదా సల్ఫేట్ ఆఫ్ పొటాష్‌ను ఆకులు, గెలలు పూర్తిగా తడిసేటట్లు 10 రోజుల తేడాతో 2-3 సార్లు పిచికారి చేయాలి. పిచికారి చేసిన తర్వాత 2 శాతం రంధ్రాలు కలిగిన తెలుపు రంగు పాలిథీన్ సంచులను తొడగాలి.

**నిమ్మ :**

నిమ్మ చెట్ల పాదులను ఎండు ఆకులు లేదా వరిపొట్టుతో కప్పాలి. సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని లేత ఆకులపై పిచికారి చేయాలి.

**జామ :**

జామలో వర్షాకాలంలో వచ్చే పంట (అంబేబహార్)ను నియంత్రించి చలికాలంలో పంట వచ్చేటట్లు చేయాలంటే 50 పి.పి.యం. నాఫ్తలిన్ అసిటిక్ ఆమ్లము ద్రావణాన్ని చెట్లపై పిచికారి చేయాలి.

**సీతాఫలం :**

సీతాఫలం మొక్కలు అంటు కట్టుటకు అనువైన సమయం.

**ద్రాక్ష :**

ద్రాక్షలో నాణ్యత పెరగడానికి పొటాష్ ఎరువుల వేసుకోవాలి.

**సపోటా :**

సపోటాలో కాయ తొలిచే పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 2మి.లీ. లీటరు నీటిని కలిపి ఆకులు, చిగుళ్ళు, కొమ్మలు పూర్తిగా తడిచేలా పిచికారి చేయాలి. తోటలలో కలుపు లేకుండా శుభ్రత పాటించాలి.

**పనస :**

పనస తోటలకు తప్పని సరిగా నీరు పెట్టాలి. పూత, పిందెల మీద కుళ్లు గమనించినట్లయితే నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయ పంటలు :**

**టమాటా, వంగ, మిరప :**

టమాట, వంగ, మిరప మరియు ఉల్లి నారును ప్రధాన పొలంలో నాటుకోవాలి. నాట్లు వేసిన రెండు రోజులలోపు పెండిమిథాలిన్ (స్టాంప్) అనే కలుపు మందును 6 మి.లీ./లీటరు నీటితో కలిపి (ఎకరాకు 1.2 లీ. 200 లీటర్ల నీటిలో) తడి భూమిపైన నేలంతా బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

**పాద చిక్కుడు, గోరు చిక్కుడు, బొబ్బర్లు, బెండ, కాకర, బీర, పుచ్చ, కర్బూజ, సొర, దోస, గుమ్మడి, బూడిద గుమ్మడి** :

ఈ పంటలను నేరుగా ప్రధాన పొలంలో విత్తుకోవాలి. ఈ పంటలను తప్పనిసరిగా నత్రజని స్థాపించే రైజోబియం కల్చరుతో విత్తన శుద్ధి చేయాలి. చివరి దుక్కిలో 10 టన్నుల పశువుల ఎరువుతో పాటు 24-32 కిలోల భాస్వరము, 20-24 కిలోల పొటాష్‌నిచ్చు ఎరువులను వేసుకోవాలి.

**కొత్తిమీర, తోటకూర, మెంతికూర మరియు గోంగూర :**

ఇటువంటి ఆకుకూర పంటలలో ఆకు దిగుబడి పెంచడానికి 20 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వంగ మరియు బెండ :**

వంగ మరియు బెండ పంటలను ఆశించే మొవ్వు మరియు కాయతొలుచు పురుగు నివారణకు, ఎమామెక్టిన్ బెంజోయేట్ 4 గ్రా. లేదా స్పైనోసాడ్ 3 మి.లీ. 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**దోసజాతి :**

దోసజాతి పంటలలో గుమ్మడి పెంకు పురుగుల నివారణకు 3 గ్రా. కార్బరిల్ లేదా 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పూల తోటలు :**

**గులాబి :**

గులాబిలో ఎండు కొమ్మలను కత్తిరించి బ్లైటాక్స్ పూయాలి.

**మల్లె :**

మల్లెలో వచ్చే ఎర్రనల్లి నివారణకు 3గ్రా.నీటిలో కరిగేగంధకం లేదా 5 మి.లీ. డైకోఫాల్ పిచికారి చేయాలి.

**విరజాజి :**

విరజాజి తోటలో కత్తిరింపులు వేయాలి.

కోత పూర్తయిన  చామంతి మొక్కలను భూమికి దగ్గరగా కత్తిరించి పిలకల పెరుగుదలను ప్రోత్సహించాలి.

**బంతి :**

బంతి నాటడానికి ముందు ఆఖరి దుక్కిలో 30 కిలోల చొప్పన నత్రజని, భాస్వరం మరియు పొటాష్ నిచ్చే ఎరువులను  వేసుకోవాలి.

**తోట పంటలు :**

**కర్రపెండలం :**

కర్రపెండలంలో ఎరుపు రంగు గుర్తు గల తెగులు సోకిన మొక్కలను పూర్తిగా తొలగించి, తగలబెట్టాలి. ఆరోగ్యవంతమైన కొమ్మలను సేకరించి, డైథేన్ యం-45 (3గ్రా.) + క్లోరోపైరిఫాస్ (2 మి.లీ.0 డైమిథోయేట్ (2 మి.లీ.) లీటరు నీటికి కలిపిన మందు ద్రావణం పిచికారి చేసి, ముందుగా శుభ్రపరిచిన చోట, చెట్ల నీడలో నిటారుగా భద్రపరుచుకోవాలి లేదా 'జీరో ఎనర్జీ కూల్ చాంబరు' పద్ధతి ద్వారా కూడా నిల్వ చేయవచ్చు. అవసరము మేర పై మందు ద్రావణాన్ని నెలకు ఒకసారి పిచికార చేసి చెదలు, పొలుసు పురుగు మరియు పిండి నల్లి రాకుండా జాగ్రత్త పడాలి. కోసిన దుంపను వెంటనే ఫ్యాక్టరీకి చేర్చాలి. నిల్వ కొరకు దుంపపై పొర చెక్కి, ముక్కలుగా చేసి, 12-13% తేమ ఉండేలా ఎండబెట్టి 3-4 నెలలు భద్రపరిచి, రేటు వచ్చినప్పుడు అమ్ముకోవాలి.

**జీడి మామిడి :**

లేత జీడిమామిడి తోటల్లో నీటి వసతి ఉన్న చోట, వరుసల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో వేసవి కూరగాయలను సాగు చేయవచ్చును. సంవత్సరం, రెండు సంవత్సరాల వయస్సు గల మొక్కలలో వచ్చే పూతను తీసివేయాలి. ఈ పూత దశలో తేయాకు దోమ (టీ దోమ) పంటను ఆశిస్తుంది. దీని నివారణకు లామ్డా సైమాలోథ్రిన్ అనే మందును ఒక లీటరు నీటికి 0.6 మి.లీ. కలిపి లేత కొమ్మలను, పూత కొమ్మలను బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

**సుగంధ ద్రవ్య పంటలు :**

**పసుపు :**

పసుపులో లీటరు నీటికిమి.లీ. మలాథియన్ కలిపిన ద్రావణములో విత్తనపు కొమ్మలను శుద్ధి చేసి ఆరబెట్టి నిల్వచేయడం వలన పొలుసు పురుగులను నివారించవచ్చు.

**మిరప :**

మిరప కాయ పండే దశలో కాయకుళ్ళు మరియు కొమ్ము ఎండు తెగులు నివారణకు ఎకరానికి 200 మి.లీ. అజాక్సీస్ట్రోబిన్ గాని 600 గ్రా. కాబ్రియోటాప్ గాని 200 మి.లీ. ప్రొపికొనజోల్ గాని 100 మి.లీ. డైఫెన్‌కొనజోల్ గాని 500 గ్రా. కాపర్ హైడ్రాక్సైడు గాని పిచికారి చేయాలి.

**ధనియాలు :**

ధనియాలలో రకమును బట్టి 80-130 రోజులకు పంటను కోసుకోవాలి. మొక్కలను మొదటికి పెరికి, పాక్షిక నీడలో ఆరబెట్టాలి. జాగ్రత్తగా ఎండబెట్టి ప్యాక్ చేసిన తరువాత పురుగులు మరియు ఎలుకలు రాని గిడ్డంగులలో నిల్వ చేయాలి.

ఔషద మరియు సుగంధ పంటలు :

జులై-ఆగష్టు నెలలలో విత్తిన అశ్వగంధ పొలం నుండి పంటను సేకరించాలి.

**నిమ్మగడి, సిట్రోనెల్ల :**

ఈ పంటలలో మొదటి కోతకు 75 రోజుల తరువాత రెండవ కోత తీసుకోవాలి.

**దవనం :**

దవనం 50 శాతం పంట పుష్పించిన దశలో (నాటిన 100-110 రోజులలో) భూమి నుండి 10 సెం.మీ. ఎత్తులో కోత కోసుకొని నూనె తీయడానికి వాడాలి.

## మార్చి మాసంలో వివిధ ఉద్యాన పంటలలో చేపట్టవలసిన పనులు మరియు సూచనలు

**పండ్ల తోటలు :**

**మామిడి :**

మామిడిలో పిందె ఏర్పడిన తరువాత ప్రతి 25-30 రోజులకొకసారి కాయలు బఠాని గింజ లేదా గచ్చకాయ సైజులో ఉన్నప్పుడు నీరు పెట్టవలెను. 1% యూరియాను (10 గ్రా యూరియా + లీటరు నీటిలో కలిపి) నిమ్మకాయ సైజులో ఒకసారి 20 రోజుల తరువాత 2వ సారి పిచికారి చేసి పిందె రాలటాన్ని నివారించుకోవచ్చు లేదా మల్టికె 10గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మామిడి పిందెలు గోలీ సైజులో ఉన్నప్పుడు లేక కాయపుచ్చు పురుగుల వలస వెళ్ళు సమయంలో డైక్లోరోవాస్ 1.5 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా వేపనూనె 3 మి.లీ. + క్లోరిపైరిఫాస్ 1 మి.లీ. ఒక లీటరు నీరు కలిపి సాయంత్రం వేళలలో పిచికారి చేయాలి. వేప గింజల కషాయం 5%ను ప్రతి 10 రోజుల కొకసారి ఏప్రిల్-మే నెల వరకు అనగా మామిడి పండ్ల కోతకు 15 రోజుల ముందు వరకు పిచికారి చేయాలి.

**అరటి :**

అరటిలో అవసరాన్ని బట్టి నీటి తడులు సక్రమంగా ఇవ్వాలి. ఎండుబారిపడకుండా తొండంపై ఎండు చెత్తతో కప్పాలి. రసం పీల్చు పురుగుల నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా./లీ. లేదా డైమిథోయేట్ (2 మి.లీ./1లీ. నీటికి) వంటి క్రిమిసంహారక మందులను పిచికారి చేయాలి. గెలలు సగం తయారయినాక కార్శిపంట కొరకు ఒక సూది పిలకను వదిలి మిగిలిన పిలకలన్నీ కోసివేయాలి. దూర ప్రాంతాలకు రవాణా చేసేటప్పుడు నరకాలి. రవాణా చేసేటపుడు గెలల చుట్టూ పచ్చి ఆకులు చుట్టి రవాణా చేయడం మంచిది.

**సీతాఫలం :**

సీతాఫలంలో ఎండిపోయిన కొమ్మలను కత్తిరించడం వలన చెట్లు చిగురించి పూతకు వస్తాయి.

**పుచ్చ/దోస :**

పుచ్చ/దోసలో తామర పురుగు ఆశించినపుడు పసుపు రంగు జిగురు ఎరలను అమర్చాలి. నివారణకు ఫిప్రోనిల్ 5 ఎస్.సి.ఏ 2 మి.లీ. లేదా స్పైనోసాడ్ 45 ఎస్.సి. ఏ 0.35 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. కాయ తొలుచు పురుగుల ఆశించినపుడు ఏమామెక్టిన్ బెజోయేట్ 5 ఎస్.సి. 0.5 గ్రా. లేదా స్పైనోసాడ్ 0.35 మి.లీ. లేదా క్లోరాంత్రినిల్లిప్రోల్ ఏ 0.3 మి.లీ. లేదా నోపల్యూరాన్ 10 ఇ.సి. ఏ 1 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయ పంటలు :**

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు 2 శాతం యూరియా ద్రావణాన్ని పిచికారి చేయలి. మొక్క బాగా పెరగడానికి మల్టీ కె 5 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయలా. టమాట, పుచ్చ పంటలలో కాయ పగుళ్ళు నివారణకు 3 గ్రా. బోరాక్స్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**చేమగడ్డ :**

చేమగడ్డను పంట కోతకు సిద్ధంగా ఉన్నపుడు ఆకులు పండి ఎండిపోతాయి. తయారైన పంటను దుంపలకు దెబ్బ తగలకుండా జాగ్రత్తగా త్రవ్వాలి. త్రవ్విన దుంపలను 2-3 నెలల వరకు నిలువ చేసుకోవచ్చు. విత్తన దుంపలను తవ్విన 4-5 రోజులలో కాపర్ ఆక్సీక్లోరూడ్ 30 గ్రా. స్ట్రెప్టోమైసిన్ సల్ఫేటు 1 గ్రా. ను 10 లీటర్ల నీటికి కలిపిన ద్రావణంతో దుంపలు పూర్తిగా తడిచేలా పిచికారి చేసి నీడలో ఆరబెట్టాలి. అలా ఆరబెట్టిన దుంపలను గాలి, వెలుతురు ఉండే పొడి ప్రదేశంలో నిలువ చేసినట్లయితే వాటిని తరువాత పంటను పండించడానికి విత్తనంగా వాడవచ్చు.

**పూల తోటలు :**

**మల్లె :**

మల్లెలో కలుపు తీసి పై పాటుగా ఎరువులను వేయాలి. లేత మొగ్గలను తొలిచే పురుగును నివారించుటకై 1 గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. డైమిథోయేట్ మందు పిచికారి చేయాలి.

**కనకాంబరం :**

కనకాంబరం లో వచ్చే పిండి పురుగు మరియు పొలుసు పురుగు నివారణకై 1 గ్రా. అసిఫేట్ లేదా 2 మి.లీ. డైమిథోయేట్ పిచికారి చేయాలి.

**తోట పంటలు :**

**కొబ్బరి :**

కొబ్బరిలో 10 రోజులకొకసారి చెట్టుకు నీరు పెట్టాలి. కొబ్బరితోటలలోను లేక కొబ్బరి చెట్టు చుట్టూ చేసిన పళ్లెములలోను జనుము, జీలుగు, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట పైర్లను చల్లుకోవాలి. కొబ్బరిపై ఆశించు నల్లి, ఆకు తేలు, గానోడెర్మా తెగులు మరియు నల్లమచ్చ తెగులు ఉనికిని పరిశీలిస్తూ ఉండాలి.

**తమలపాకు :**

తమలపాకు తోటకు హెక్టారుకు 50 కిలోల నత్రజనిని ఇచ్చు ఎరువులను సేంద్రీయ మరియు రసాయనిక ఎరువుల రూపములో వేయాలి.

**జీడిమామిడి :**

జీడిమామిడిలో కొమ్మ, పుష్ప గుచ్ఛాలను తొలిచే పురుగు, కాయ మరియు గింజతినే పురుగులు ఆశిస్తాయి. అవసరాన్ని బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. మూడవ దఫాగా ప్రొఫెనోఫాస్ 1.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి. వాతావరణం, నేల స్వభావాన్ని బట్టి 15-20 రోజుల వ్యవధిలో నీరు పెట్టాలి. దీని వల్ల జీడిపిక్కల రాలుడు తగ్గి కాయల సైజు పెరుగుతుంది. మూడు సంవత్సరాల వయస్సు గల అంటు మొక్కల నుండి కాపు తీసుకోవాలి. చెట్ల క్రింద రాలిన జీడి పండ్ల నుండి జీడి పిక్కలను వేరు చేసి దాదాపు వారం రోజులు పిక్కలను ఎండబెట్టాలి.

**సుగంధ ద్రవ్య పంటలు :**

త్రవ్విన పసుపు దుంపలను ఉడికించి, బయట శుభ్రమైన నేల లేదా సిమెంటు ప్లాట్‌పారం లేదా టార్పాలిన్ పట్టలపై ఎండబెట్టాలి. పసుపును ఆరబెట్టేటప్పుడు 2-3 అంగుళాల మందం ఉండేటట్లు చూసుకోవాలి. కొమ్ములు విరిస్తే కంచు శబ్ధం వస్తే అది ఆరినట్లు లెక్క. ఎండబెట్టిన పసుపును పాలిషింగ్ మరియు గ్రేడింగ్ చేసుకొని నిలువ చేసుకోవాలి.

**మిరప :**

మిరపలో వాతావరణం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నపుడు పై ముడత ఉధృతి ఎక్కువవడానికి అవకాశముంది. పై ముడత నివారణకు స్పైనోసాడ్ 0.25 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా క్లోరిఫెన్ ఫైర్ 2 మి.లీ. లేదా డైఫిన్‌థురాన్ 1.5 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**అల్లము :**

అల్లములో వేసవి వర్షాల తదుపరి పొలాలను దున్నాలి. మెత్తగా వచ్చే వరకు దున్ని 1 మీ. వెడల్పుతో సౌకర్యంగా ఉండేటంత పొడవు మరియు 25 సెం.మీ ఎత్తైన మడుత తయారు చేసుకోవాలి. వర్షాకాలములో నీరు నిలువకుండా మురుగు నీటి కాలువల ద్వారా పంపించాలి. హెక్టారుకి 30 టన్నుల పశువుల ఎరువుతో పాటు 310 కి॥ సూపర్ పాస్పేట్ మరియు 40 కి॥ మ్యూరేట్ ఆఫ్ పొటాష్ తయారు చేసిన మళ్ళలో వేసి బాగా కలపాలి.

**ధనియాలు :**

ధనియాలు వేసవిలో దుక్కులు చేసుకోవాలి. దీని వలన చాలా వరకు భూమిలో నివసించే పురుగులు మరియు తెగుళ్ళు నశిస్తాయి.

**ఔషద మరియు సుగంధ పంటలు :**

12 నెలల వయస్సు గల కలబంద ఆకులు కత్తిరించి, జెల్/జ్యూస్ తయారు చేసుకోవచ్చును.
నిమ్మగడ్డి మరియు సిట్రోనెలల్లో కోతలు కొనసాగించాలి.

# ఏప్రియల్ మాసంలో వివిధ ఉద్యాన పంటలలో
# చేపట్టవలసిన పనులు మరియు సూచనలు

**పండ్ల తోటలు :**

**మామిడి :**

మామిడికాయ కోతకు 40 రోజుల ముందు నీరు పెట్టడం ఆపివేయాలి. పండు ఈగ ఆశించే తోటల్లో 2 మి.లీ. మలాథియాన్ మరియు 2 మి.లీ. మిథైల్ యూజినాల్ లీటరు నీటికి కలిపి ఎర ద్రావణం తయారుచేసుకొని ఒక్కొక్క ప్లాస్టిక్ పళ్ళెంలో 250 మి.లీ. పోసి ఎకరానికి 4 చోట్ల ఉంచాలి. ప్యాకింగ్ చేసిన మామిడి కాయలను దూర ప్రాంత రవాణా కొరకు కాయలను కోసిన 6-8 గంటల లోపల శీతల గిడ్డంగులలో 12.5 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత మరియు 80-90 శాతం తేమ వద్ద నిల్వ ఉంచాలి. లేత తోటలలో మొక్కలకు నీరు పెట్టడం ద్వారా మొక్కలను ఎండ మరియు వేడి నుండి కాపాడుకోవాలి.

**అరటి :**

అరటిలో వైరస్ తెగుళ్ళను వ్యాప్తి చేసే రసం పీల్చు పురుగుల నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా/1లీ. లేదా డైమిథోయేట్ (2 మి.లీ/1లీ. నీటికి) క్రిమిసంహారక మందులను పిచికారీ చేయాలి. గెలలు సగం తయారైనాక కార్శిపంట కొరకు ఒక సూది పిలకను వదిలి మిగిలిన పిలకలన్నీ కోసివేయాలి.

**చీని, నిమ్మ :**

చీని, నిమ్మ చెట్లపై మంగు నివారణకు డైకోపాల్ మందును 3 మి.లీ./లీ. నీటికి పిచికారి చేయాలి. కొత్తగా వేసే తోటల్లో గుంతలు త్రవ్వి బాగా ఆరనివ్వాలి. తెల్ల పొలుసుపురుగుల, చెదలను ఆరబెట్టాలి. ఫ్యుజేరియం వేరు కుళ్ళు తెగులును సమగ్రంగా అరికట్టాలి. చెట్ల పాదులలో ఎండు ఆకులు లేదా వరి పొట్టు వేసుకోవాలి.

**జామ :**

జామ తోటలకు నీటి తడులు ఆపాలి. బెరడు తొలుచు పురుగు నివారణకు కాండము రంధ్రాలలో 5 మి.లీ. డైక్లోరోవాస్ లేదా పెట్రోలు లేదా కిరోసిన్ పోసి బంకమట్టితో పూడ్చాలి.

**ద్రాక్ష :**

ద్రాక్ష పండ్లు కోసిన తర్వాత 10-15 రోజులు నీరు ఆపివేసి చెట్లకు ఇరుపక్కల గాడులు తీసి సిఫారసు మేరకు పేడ ఎరువు/ఆముదము పిండి/వేసపిండి, సూపర్ ఫాస్పేట్/జింకు సల్ఫేట్ మరియు మెగ్నీషియం సల్ఫేటు వేసి మట్టిలో కలిపి గాడి మూసివేసి నీరు పెట్టి ఏప్రిల్ 10 లోపు ఒకటి లేదా రెండో కణుపు దగ్గర వేసవి కత్తిరింపు చేయాలి. చిగురించిన తర్వాత మొదటి 30 రోజులలో సిఫార్సు చేసిన నత్రజని ఎరువులు వేయవలెను. క్రొత్త చిగుర్లను పెంకు పురుగు నుండి రక్షించుటకు కార్బరిల్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి 5 రోజులు వ్యవధిలో 3 సార్లు పిచికారి చేయాలి.

**పనస :**

పనస అవసరాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలి. కళ్ళు పూర్తిగా విచ్చుకుని లేత పసుపు పచ్చరంగులోకి మారి సువాసనలు వెదజల్లే కాయలను కోయాలి. పనసకు ఒకసారి కాసిన చోటే మరల కాసే గుణం ఉంది. కావున తొడిమను, కాండం నుండి వేరు చేసేటపుడు కాండం మీద కణజాలం దెబ్బతినకుండా కాయలను జాగ్రత్తగా కోయాలి. కాయలను కోసిన తరువాత ఎండిన రెమ్మలను తీసివేసి కాండం మీద వెలుతురు పడే విధంగా చేసుకొని, బ్లైటాక్స్ మందును (3 గ్రా/1 లీటరుకి) పిచికారి చేసుకోవాలి.

**సపోటా :**

సపోటా లేత తోటలకు తప్పనిసరిగి నీరు పెట్టాలి. అవసరాన్ని బట్టి ముదురు తోటలకు నీటి తడులు ఇవ్వాలి.

**దానిమ్మ :**

దానిమ్మలో మొక్కలకు విశ్రాంతి ఇవ్వాలి. కత్తిరింపులు చేయడం, పాదులు త్రవ్వకం మరియు ఎరువులు చేయడం లాంటివి చేయకూడదు. కాని 1% బోర్డోమిశ్రమము మందును 20 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేసి, బ్యాక్టీరియా తెగులును అదుపులో ఉంచవచ్చును.

**రేగు :**

రేగు కొమ్మల కత్తిరింపులు చేపట్టిలి. కత్తిరించిన కొమ్మలను తోట బయటకు చేర్చి కాల్చివేయాలి. కత్తిరింపులు అయిన వెంటనే 1% బోర్డో మిశ్రమము లేదా 0.3% కాపర్ ఆక్సీక్లోరైడ్ పిచికారి చేయాలి. పాదులలో త్రవ్వి మిథైల్ పారాధియాన్ (100 గ్రా. చెట్టుకు) పొడిని చల్లి కోశస్థదశలో ఉన్న కాయ తొలుచు పురుగును నియంత్రించవచ్చు.

**కూరగాయ పంటలు :**

**టమాటా, వంగ :**

టమాటా, వంగ పంటల్లో పూత, పిందె రాలకుండా మరియు పిందె బాగా కట్టడానికి 1 మి.లీ. ప్లనోఫిక్స్ 10 లీటర్ల నీటికి కలిపి పూత మరియు కాత దశల్లో 15 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

**విత్తనపు కంద :**

విత్తనపు కంద (500 గ్రా. బరువు గల) చేమ దుంపలను ఆఖరి వారంలో నాటుకోవాలి. దుంపలను 10-15 సెం.మీ. లోతులో 60X60 సెం.మీ. ఎడంలో కేంద్ర భాగంపై వైపు ఉండేలా నాటాలి. ఆఖరి దుక్కిలో ఎకరాకు 12 టన్నుల పశువుల ఎరువుతో పాటు 24 కిలోల భాస్వరాన్ని ఇచ్చు ఎరువును వేయాలి.

**పూల తోటలు :**

**మల్లె :**

మల్లెలో రసం పీల్చే పురుగులను గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

**చామంతి :**

చామంతి తోటలో ఎండిపోయిన పూలను కత్తిరించి ఎరువులను వేసి పిలకలు బాగా పెరిగేటట్లు చూడాలి.

లిల్లీ పూల తోటలో కార్శి పంటకు నీరు ఇవ్వాలి.

**తోట పంటలు :**

**కొబ్బరి :**

కొబ్బరిలో వారం రోజులకొకసారి, కొబ్బరి మొక్కలకు నీరు పెట్టాలి. మంచి లక్షణాలు గల తల్లి చెట్ల నుండి పూర్తిగా పండిన 12 నెలల కాయలను విత్తిన కాయలుగా ఎంపిక చేసుకొని నిల్ల చేయాలి. కొబ్బరిపై ఆశించు నల్లి, ఆకుతేలు, గానోడెర్మా తెగులు మరియు నల్లమచ్చ తెగులు ఉనికిని పరిశీలిస్తూ ఉండాలి.

**జీడిమామిడి :**

జీడిమామిడిలో కాండం మరియు వేరు తొలుచు నివారణకు చెట్ల కాండం మొదలు మరియు భూమిపై కనపడే వ్రేళ్ళను సన్నని ఇనుప వైరుతో చేసిన బ్రష్‌తో బాగా రుద్ది, ఆ తరువాత వేప నూనె 50 మి.లీ./లీటరు నీటికి కలిపి బాగా తడిచేలా పిచికారి చేయాలి లేదా పూత పూయాలి. ఈ విధంగా సంవత్సరంలో మూడు సార్లు చేస్తే, ఈ పురుగు చెట్లను ఆశించకుండా అదుపు చేయవచ్చును.

**సుగంధ ద్రవ్య పంటలు :**

**అల్లము :**

అల్లములో మొదటి పక్షంలో వేసవి వర్షం పడినపుడు నాటుకోవచ్చు. సుమారు 20 నుంచి 25గ్రా. బరువున్న అల్లం కొమ్ములను నాటుకోవాలి. నాటుటకు ముందుగా అల్లమును 0.1% క్వినాల్‌ఫాస్ మరియు 0.3% డైథేన్ యం-45 ద్రావణములలో విడివిడిగా 30 నిముషముల పాటు నానబెట్టుకొని నాటుకోవాలి. అల్లము నాటుకోవడానికి 25X30 సెం.మీ. లేదా 25X25 సెం.మీ. దూరము పాటించి 5 సెం.మీ. లోతు మించకుండా నాటుకుని పశువుల ఎరువుతో కప్పాలి. నాటుకోవడం పూర్తయ్యాక మళ్ళన్నీ పచ్చి ఆకులతో కప్పాలి (మల్చింగ్).

**మిరప :**

మిరపలో కాయతొలిచే పురుగుల నివారణకు, ఎకరానికి 300 గ్రా. థయోడికార్బ్ లేదా 75 మి.లీ. స్పైనోసాడ్ లేదా 150 మి.లీ. నొవాల్యురాన్ లేదా 400 మి.లీ. క్లోర్‌ఫిన్‌ఫైర్ గాని 80 గ్రా. ప్రొక్లయిమ్ గాని పిచికారి చేసుకోవాలి. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున పై ముడత పెరగడానికి అవకాశముంది. కాబట్టి తామరపురుగుల నివారణకు ఎకరానికి 400 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 300 గ్రా. డైఫిన్‌థురాన్ పిచికారి చేయాలి. ఆకుముడత తెగులు (జెమిని వైరస్) నివారణకు వైరస్ వ్యాప్తికి దోహదపడే తెల్ల దోమను 5 శాతము వేపగింజల కసాయము గాని ఎకరానికి 250 మి.లీ. ట్రైజోఫామ్ గాని 60 గ్రా. ఎసిటామిప్రిడ్ గాని పిచికారి చేసి సమర్ధవంతముగా నివారించుకోవాలి.

**ఔషద మరియు సుగంధ పంటలు :**

1. తయారైన కలబంద ఆకులను సేకరించుకోవాలి.

## మే మాసంలో వివిధ ఉద్యాన పంటలలో చేపట్టవలసిన పనులు మరియు సూచనలు

**పండ్ల తోటలు :**

**మామిడి :**

మామిడి కాయకోతకు అభివృద్ధి పరచిన కోత పరికరాలనే ఉపయోగించాలి. చల్లటి వేళల్లో మాత్రే కాయల్ని కోయాలి. కాయలు 5-7 సెం.మీ. తొడిమతో కోయాలి. కాయ తొడిమల నుంచి పూర్తిగా సొనకారేవరకు తలక్రిందులుగా వుంచి కాయలకు సొన అంటకుండా జాగ్రత్తపడాలి. దీని వలన కాయలను నిల్వ ఉంచినపుడు నాణ్యత బాగుంటుంది. కాయల సైజు మరియు బరువును బట్టి గ్రేడింగ్ చేసుకొని అట్ట పెట్టెలలో (CFB Boxes) తగినంత కాగితపు ముక్కలను ఒత్తుగా వేసి ప్యాకింగ్ చేసుకొనవలెను. ప్యాకింగ్ చేసిన మామిడికాయలను దూర ప్రాంత రవాణా కొరకు కాయలను కోసిన 10 గంటల లోపల శీతల గిడ్డంగులలో (12.5 సెంటీ గ్రేడ్ ఉష్ణోగ్రత మరియు 80-90% తేమ వద్ద నిల్వ ఉంచాలి. కాయకోత అనంతరం చెట్టుకు 15 రోజులు విశ్రాంతి ఇచ్చి తదుపరి చర్యలు చేపట్టాలి.

**నిమ్మ :**

నిమ్మలో మంగు నివారణకు డైకోఫాల్ మందును 3 మి.లీ./లీ. నీటికి చొప్పున పిచికారి చేయాలి. తెల్ల పొలుసుపురుగుల, చెదలను అరికట్టాలి. ఫ్యుజేరియం వేరుకుళ్ళు తెగులును సమగ్రంగా అరికట్టాలి. చెట్లపాదులలో ఎండు ఆకులు లేదా వరిపొట్టు వేసుకోవాలి.

**జామ :**

జామ చెట్లను బెట్టకు గురిచేయాలి. చెట్లు ఆకులను రాలుస్తాయి. ఎండిన, అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలను మరియు కాపు కాసిన రెమ్మల చివరలను (5-6 సెం.మీ.) కత్తిరించాలి.

**ద్రాక్ష :**

ద్రాక్షకు వేసవి కత్తిరింపుల తర్వాత 9వ ఆకు ఏర్పడిన దశలో కొమ్మల కొనలను గిల్లడం ద్వారా పిల్ల కొమ్మ (సబ్‌కేన్)ల అభివృద్ధి జరుగుతుంది. ద్రాక్షకు సిఫారసు చేసిన మోతాదులో నత్రజనిని కత్తిరించిన 30-60 రోజులలో అందించి తరువాత సిఫారసు చేసి 50 పిపియమ్ యురాసిల్ స్ప్రే చేయడం వలన పూమొగ్గలు ఏర్పడడానికి దోహదపడుతుంది. క్రొత్త చిగుర్లలో పక్షికన్ను తెగులు సోకకుండా కార్బండజిమ్ 1గ్రా. లీటరు నీటికి కలిపి 7 రోజుల వ్యవధిలో 3-4 సార్లు పిచికారి చేయవలెను.

**దానిమ్మ :**

దానిమ్మలో మొక్కలకు విశ్రాంతి నివ్వాలి. కత్తిరింపులు చేయడం, పాదుల తవ్వకం మరియు ఎరువులు వేయడం లాంటివి చేయకూడదు. కాని 1% బోర్డో మిశ్రమము మందును 20 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేసి, బ్యాక్టీరియా తెగులును అదుపులో ఉంచవచ్చు.

**రేగు :**

రేగులో కొమ్మల కత్తిరింపు చేపట్టాలి. కత్తిరించిన కొమ్మలను తోట బయటకు చేర్చి కాల్చి వేయాలి. కత్తిరింపులు అయిన వెంటనే 1% బోర్డో మిశ్రమం లేదా 0.3% కాపర్ ఆక్సీక్లోరైడ్ పిచికారి చేయాలి. పాదులలో త్రవ్వి మిథైల్ పారథియాన్ (100 గ్రా. చెట్టుకు) పొడిని చల్లి కోశస్త దశలో ఉన్న కాయ తొలుచు పురుగును నియంత్రించవచ్చు.

కూరగాయ పంటలు :

**బీర :**

బీర జాతి కూరగాయలు ప్రాకడానికి వీలుగా పందిర్లను వేసుకోవాలి. కలుపు ఎక్కువగా ఉండే భూములలో మొదటి దఫా తడి పెట్టిన తరువాత హెక్టారుకు పెండిమిథాలిన్ లేదా ఫ్లూక్లోరాలిన్ 2.5 లీటర్ల మందును 500 లీటర్ల నీటిలో కలిపి తేమగా ఉన్న నేలపై పిచికారి చేసి వెడల్పాటి ఆకులు కలిగిన కలుపు మొలకెత్తకుండా అరికట్టవచ్చును.

పెండలం, చేమ :

పెండలం, చేమ దుంపలకు వేసవిలో భూమిని 30-40 సెం.మీ. లోతుగా దుక్కి దున్ని తొలకరి వర్షాలకు 3-4 సార్లు గొర్రుతో మెత్తగా దుక్కిచేయాలి.

**కంద :**

కందకు వేసవిలో బూమిని 30-40 సెం.మీ. లోతుగా దుక్కి దున్నాలి. తొలకరి వర్షాలకు 2-3 సార్తు మెత్తగా దుక్కి వేయాలి. ఆఖరి దుక్కిలో ఎకరానికి 10 టన్నుల బాగా చివికిన పశువుల ఎరువు మరియు 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్‌ను వేసి కలియదున్నాలి. రెండు నుంచి మూడు నెలలు నీడలో బాగా ఆరి, 300-500 గ్రా. బరువున్న దుంపలను విత్తనంగా వాడాలి. ఎకరానికి 3.5 నుండి 5.5 టన్నుల విత్తనం వాడాలి. విత్తన దుంపలను 20 లీటర్ల నీటికి 50 గ్రా. కాపర్ ఆక్సీక్లోరేడ్ మరియు 25 మి.లీ. మోనోక్రోటోఫాస్ కలిపిన ద్రావణంలో 15ని॥ ముంచి తీసి నీడలో ఆరబెట్టి వెంటనే నాటాలి. విత్తన దుంపలను 60X60 సెం.మీ. దూరంలో $2X2^{1/2}$ అంగుళాల లోతులో నాటి వెంటనే తడి ఇవ్వాలి. తడి ఇచ్చిన వెంటనే ఎకరాకు 2.0 లీ. బుటాక్లోర్ లేదా 1 లీటరు పెండిమిథాలిన్ కలుపు మందును 200 లీ. నీటిలో కలిపి నేలపై పిచికారి చేయాలి.

**నాణ్యమైన ఉల్లి :**

నాణ్యమైన ఉల్లి విత్తనాన్ని, ఖరీఫ్ సాగుకు అనువైన రకాలైన డార్క రెడ్, బళ్ళారిరెడ్, నాసిక్‌రెడ్ (ఎస్-53) మరాయు అర్కకళ్యాన్ రకాలను ఎన్నుకోవాలి.

**పూల తోటలు :**

**గులాబి :**

గులాబిలో ఎండిన కొమ్మలను కత్తిరించ బ్లైటాక్స్ పేస్టు పూయాలి. వీలైనంత వరకు నీరు ఇవ్వాలి.
కొత్తగా నాటిన కనకాంబరం తోటల్లో నులిపురుగుల నివారణకు కార్బోఫ్యూరాన్ గుళికలు భూమిలో వేయాలి. క్రొత్తగా పూల తోటలు వేయుటకు గాను వేసవిలో లోతుగా దుక్కులు చేయాలి.

**తోట పంటలు :**

కొత్తగా కొబ్బరి మొక్కలు నాటుటకు 1X1X1 మీ. లోతు గోతిని తీసి మొక్కల మధ్య దూరం 8 X8 మీ. ఉండునట్లు నాటుకోవాలి. వారం రోజులకొకసారి చెట్టుకు నీరు పెట్టాలి. కొబ్బరి తోటలలో పెరిగిన పచ్చి రొట్టను కోసి పళ్ళెంలో వేసుకోవాలి.

**కర్రపెండలం :**

కర్రపెండలం నాటడానికి చివరి వారంలో నారుమళ్ళు తయారు చేయాలి. ఆరోగ్యవంతమైన విత్తన కర్రను 20 సెం.మీ. పొడవు గల ముచ్చెలుగా చేయాలి. ముచ్చెలను డైథేన్ యం-45 (3 గ్రా.0 మరియు డైమిథోయేట్ (2 మి.లీ.) ఒక లీటరు నీటికి కలిపిన మందు ద్రావణంలో 5 నిముషాలు ముంచి, ఎత్తైన నారుమళ్ళలో దగ్గరగా నాటుకోవాలి. ప్రతిరోజు రోజ్‌కాన్‌తో నీరు పోయాలి. 10 రోజుల్లో వేరు తొడిగి నాటుకోవడానికి సిద్ధంగా వుంటాయి. ప్రధాన పొలాన్ని వేసవిలో దుక్కి చేయాలి.

**తమలపాకు :**

తమలపాకు సాగుకు బూమిని బాగా దున్ని, దుక్కిలో ఎకరాకు 40 బండ్ల పశువుల ఎరువు, 40 కిలోల భాస్వరము మరియు 40కిలోల పొటాష్‌ను వేసుకోవాలి. హెక్టారుకు 40-50 కిలోల చొప్పున అవిశ విత్తనాలను నాటాలి. తొలిదశలో అవిశ మొక్కలను ఆశించు చిత్త పురుగుల నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. అదే ఆకు తిను గొంగళి పురుగుల నివారణకు అయినట్లయితే కారటాప్ హైడ్రోక్లోరైడ్ 80 ఎస్.పి. 2 గ్రా. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

**జీడిమామిడి :**

జీడిమామిడి వర్షాధారపు జీడి తోటలు, కొండ వాలులో సాగు చేస్తున్న తోటలలో వాలుకు అడ్డుగా చెట్టుకు పైభాగాన కందకాలను త్రవ్వుకొని నీరు నిలిచేటట్లు చేసుకోవాలి. నీరు నిలిచే విధంగా మొక్క చుట్టూ పాదులు చేసుకోవాలి.
సుగంధద్రవ్యాలు :

**మిరప :**

మిరప సాగుకు ఎన్నుకున్న పొలాన్ని వేసవిలో లోతుగా దున్నాలి. ఆయా ప్రాంతాలకు సిఫారసు చేసిన మరియు అనువైన రకాలను ఎన్నుకోవాలి. మొదట విత్తనం ద్వారా వ్యాపించే టొబాకో మొజాయిక్ వైరస్‌ను నివారించుటకు ట్రైసోడియం ఆర్థో ఫాస్ఫేట్‌తో విత్తనశుద్ధి చేయాలి. 150 గ్రా. మందును ఒక లీటరు నీటిలో కరిగించి దానిలో ఒక కిలో విత్తనాన్ని వేసి, 20 నిముషాలు నానబెట్టి, తరువాత మంచినీటితో 2 సార్లు కడిగి నీడన ఆరబెట్టాలి. తరువాత రసం పీల్చే పురుగులైన తామర పురుగులు, పేనుబంక పురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్‌ను ఒక కిలో విత్తనానికి 8 గ్రా. చొప్పున కలిపి శుద్ధి చేయాలి. విత్తనం ద్వారా వ్యాపించే బూజు తెగుళ్ళ నివారణకు 3గ్రా. మాంకోజెబ్ లేదా కాప్టాన్ అనే మందును ఒక కిలో విత్తనానికి పట్టించాలి.

**అల్లము :**

అల్లములో చేతిలో ఒకసారి కలుపు తీయించాలి. మురుగు నీటి కాలువలు సరిచేసుకోవాలి. రెండవ సారి సేంద్రీయ ఎరువులు వేసుకోవచ్చు (నాటిన 40 రోజుల తరువాత), డైమిథోయేట్ 0.05% (167 మి.లీ./100 లీ. నీటిలో) తో పిచికారి చేసి కాండము తొలుచు పురుగును నివారించుకోవాలి. దుంప కుళ్ళు సోకిన మొక్కలు పెరికివేసి నాశనం చేయాలి. ముళ్ళను 0.3% డైథేన్ యం-45 లేదా 0.3% కాపర్‌ఆక్సీక్లోరైడ్‌తో తడిపి శుద్ధి చేసుకోవాలి.

**పసుపు :**

పసుపులో స్వల్పకాలిక రకాలను మే నెల చివరిలో నాటుకోవాలి.
ఔషద మరియు సుగంధ పంటలు :

ఎకారానికి 2 కిలోల చొప్పున పామరోజా విత్తనాన్ని ముందు రోజు రాత్రి తడి ఇసుకతో కలిపి మూట కట్టి ఉంచి మరుసటి రోజు నారుమళ్ళులో విత్తుకోవాలి.
తయారయిన **కలబంద** ఆకులును సేకరించుకోవాలి.

# జూన్‌మాసంలో వివిధ ఉద్యాన పంటలలో
# చేపట్టవలసిన పనులు మరియు సూచనలు

**పండ్ల తోటలు :**

**మామిడి :**

మామిడి కాయకోత పూర్తి అయిన తరువాత అవకాశం ఉన్న తోటల్లో నీరు పెట్టాలి.

**అరటి :**

అరటిలో పిలకలపై చర్మం పలుచగా చెక్కివేసి మోనోక్రోటోఫాస్ (2.5 మి.లీ./లీటరు నీటికి) మరియు కాపర్ ఆక్సీక్లోరైడ్ (5గ్రా./లీటరు నీటికి కలిపిన మందు ద్రావణములో 10-15 నిముషాలు ముందు శుద్ధి చేయాలి. మొక్కలు నాటటం పూర్తయినాక మొదటి తడితో పాటు హెక్టారుకు 5 లీటరు బుటాక్లో ఇసుకలో కలిపి నేలపై సమానంగా చల్లాలి.

**నిమ్మ :**

నిమ్మలో తొలకరి వర్షాలకు జనుము, జీలుగ, పిల్లిపెసర, అలసంద వంటి పచ్చిరొట్ట పైర్లను తోటల్లో సాగు చేసుకోవాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లేతాకులపై పిచికారి చేయాలి. చెట్ల మొదట బోర్డోపేస్టును పూతగా పూయాలి.

**జామ :**

జామ చెట్టు ఒక్కింటికి 60 కిలోల పశువుల ఎరువు, 1కిలో యూరియా, 1.2 కిలోల సూపర్ ఫాస్ఫేట్ 750 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేయాలి.

**ద్రాక్ష :**

ద్రాక్ష తోటలపై 500 పి.పి.యం. సైకోసిల్ ద్రావణాన్ని పిచికారి చేయాలి. కొమ్మలు ముదరగానే కత్తిరించిన 45-120 రోజుల వరకు సిఫారసు చేసిన మోతాదులో పొటాష్ ఎరువుల వేయాలి. మజ్జిగ తెగులు నివారణకు ముందుగా బోర్డో మిశ్రమము (1%) తర్వాత రెండవసారి మొటలాక్సి మాంకోజెబ్ 2.5 గ్రా. మూడవసారి సెమోక్సానిల్ + మాంకోజెబ్ 3 గ్రా. మరియు నాల్గవసారి ఫోసిటైల్ అల్యూమినియం 3 గ్రా. లీటరు నీటికి కలిపి 7 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

**సపోటా :**

సపోటాలో కొమ్మల కత్తిరింపు చేపట్టాలి. ఎండిన కొమ్మలు, తెగుళ్ళు సోకిన కొమ్మలను తీసివేయాలి.

**కూరగాయల పంటలు :**

**టమాటా, వంగ, ఉల్లి :**

టమాటా, వంగ, ఉల్లి మరియు మిరప పంటల నారును ఎత్తైన నారుమడులలో పెంచాలి. కిలో విత్తనం 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ మరియు 8 గ్రా. ట్రైకోడెర్మావిరిడితో విత్తన శుద్ధి చేసుకోవాలి. నారుకుళ్ళు తెగులు నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటికి కలిపి నారుమళ్ళను మందుగా తడపాలి.

బెండ గోరుచిక్కుడు, పొదచిక్కుడు, తీగచిక్కుడు, బొబ్బర్లు, కాకర, బీర, దోస, పొట్ల, సొర, గుమ్మడి మారియు బూడిద గుమ్మడి పంటలను నేరుగా ప్రధాన పొలంలో విత్తుకోవాలి.

**ఆకుకూర :**

ఆకుకూర పంటలను చిన్న చిన్నమడులలో నేరుగా విత్తుకొని 25-30 రోజుల వయస్సులో కోసుకోవాలి. ఏకవార్షిక మునగ నారును పాలిథిన్ సంచులలో పెంచుకోవాలి.

**కంద :**

కందలో నీటి అవసరతను బట్టి 6-10 రోజుల తేడాతో నీటి తడి ఇవ్వాలి.

**చేమగడ్డ :**

చేమగడ్డను ఆఖరి దుక్కిలో ఎకరానికి 8 నుండి 10 టన్నుల బాగా చివికిన పశువుల ఎరువు....... కిలోల సింగిల్ సూపర్‌ఫాస్ఫేటును వేసి కలియదున్నాలి. విత్తన దుంపలను 10 లీటర్ల నీటికి ... కాపర్ ఆక్సీక్లోరేడ్ మరియు 25 మి.లీ. మోనోక్రోటోఫాస్ కలిపిన ద్రావణముతో 15ని॥..... విత్తన శుద్ధి చేసుకోవాలి. ఎకరానికి 300-400 కిలోల దుంపలను 45X30 సెం.మీ. దూరంలో వెంటనే తడి ఇవ్వాలి. మొదటి దఫా తడి పెట్టిన తరువాత తేమ ఉన్నప్పుడు ఎకరాకు 2లీ. ..... లీటర్లు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పూల తోటలు :**

వేరు తొడిగిన చామంతి కత్తిరింపులను 1 గ్రా. కార్బండిజమ్ లీటరు నీటికి కలిపిన మందు ద్రావణంలో శుద్ధి చేసి మడులలో నాటుకోవచ్చును. వర్షాకాలపు బంతి పంటకు సుమారు 400-500 గ్రా. విత్తనం ఎకరాకు నారు పోసుకోవాలి.

**కనకాంబరం :**

కనకాంబరం విత్తనాన్ని సేకరించి (800-1000 గ్రా./ఎకరాకు) నారు పోయాలి. విత్తనం సేకరించిన వెంటనే నారు పోయాలి.

**తోట పంటలు :**

**కొబ్బరి :**

కొబ్బరిలో కొత్త మొక్కలను నాటుకొనే సమయము, రకములు : దేశవాలి, డబుల్ సెంచరీ, గౌతమి గంగ హైబ్రిడ్ ఫ గోదావరి గంగ, కొబ్బరి చెట్టు చుట్టూ 2 మీటర్ల దూరములో పళ్ళెము చేసి సిఫారసు చేయబడిన రసాయన ఎరువులు సగము మోతాదు అనగా 1/2 కిలో యూరియా, 1 కిలో సింగిల్ సూపర్ పాస్పేట్, 1 1/2 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఒక చెట్టుకు చొప్పున వేయవలెను.

**జీడిమామిడి :**

జీడిమామిడిలో తొలకరి ప్రారంభంలో పడిన వర్షాలకు చెట్ల పాదుల్లో కలుపు తీసి శుభ్రపరచి ఎరువులు వేయటానికి తయారు చేసుకోవాలి. కొత్తగా జీడి తోట వేయవలసిన రైతులు ఒకటిన్నర సంవత్సరముల వయస్సు కలిగిన నాణ్యమైన ఎంపిక చేయబడిన అంటు మొక్కలను 7X7 మీ. లేదా 8X8 మీ. దూరంలో 1X1X1 మీ. సైజు గుంటల్లో నాటాలి.

**సుగంధ ద్రవ్య పంటలు :**

మధ్యకాలిక పసుపు రకాలను జూన్ మొదటి పక్షంలో, దీర్ఘకాలిక రకాలను జూన్ రెండవ పక్షంలో నాటుకోవాలి. 30-40 గ్రా. బరువు గల విత్తన కొమ్ములను లీటరు నీటికి 3 గ్రా. రిడోమిల్ లేదా మాంకోజెబ్‌ను 3 మి.లీ. మలాథియాన్ కలిపిన ద్రావణంలో 30 నిముషాలు ఉంచి, ఎండలో ఆరబెట్టి విత్తన శుద్ధి చేసుకొని నాటుకోవాలి. పసుపు కొమ్ములను నాటిన రెండవ, మూడవ రోజులలో 1.3-1.6లీ. పెండిమిథాలిన్ లేదా 200 మి.లీ. ఆక్సీఫ్లోరిఫెన్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసి కలుపును నివారించాలి.

మిరప నారు పెంచుటకు అవసరాన్ని బట్టి ఒకటి గాని అంతకంటే ఎక్కువగాని ఎత్తు నారుమడులు తయారు చేసుకోవాలి. ఒక సెంటు మడికి 650 గ్రా. చొప్పున విత్తనం వేసుకోవాలి. విత్తే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలి. విత్తనం ద్వారా వ్యాపించే వైరస్ (టి.ఎమ్.వి)ను నివారించుటకు ట్రై సోడియం ఆర్థో ఫాస్పేట్‌తోను, రసం పీల్చే పురుగులను నివారించుటకు ఇమిడాక్లోప్రిడ్‌తోను విత్తనం ద్వారా వ్యాపించే బూజు తెగుళ్ళను నివారించుటకు కాప్టాన్‌తో గాని మాంకోజెబ్‌తో గాని విత్తన శుద్ధి చేయాలి. విత్తన శుద్ధి చేయనట్లయితే విత్తుటకు ముందు ఒక సెంటు విస్తీర్ణమునకు 80 గ్రా. పిప్రోనిల్ గుళికలు, ఒక కిలో వేపపిండి వేయాలి.

**అల్లము :**

అల్లమును అవసరాన్ని బట్టి కలుపును తీయుట మరియు మట్టి ఎగత్రోయుట చేయాలి. పచ్చి ఆకులతో మల్చింగ్ చేయాలి. దుంపకుళ్ళు ఉధృతి అధికంగా ఉన్నట్లయితే రిడోమిల్ 1 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లేటరు నీటికి కలిపి మొక్క మొదలంతా తడిచేలి నేల తడపాలి.

**ఔషద మరియు సుగంధ పంటలు :**

**పామరోజా :**

పామరోజా నాటడానికి ఆఖరి దుక్కిలో ఎకరానికి 4 టన్నుల పశువుల ఎరువు, 120 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి.

**అశ్వగంధ :**

అశ్వగంధ నాటడానికి ఆఖరు దుక్కిలో ఎకరానికి 4-5 టన్నుల పశువుల ఎరువు, 120 కిలోల సింగిల్ సూపర్ పాస్పేట్ మరియు 25 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి.

**నిమ్మగడ్డి :**

నిమ్మగడ్డి మరియు సిట్రోనెల్ల నాటడానికి ఆఖరి దుక్కిలో ఎకరానికి 4-5 టన్నుల పశువుల ఎరువు 40 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ మరియు 40 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి.

# జులై మాసంలో వివిధ ఉద్యాన పంటలలో చేపట్టవలసిన పనులు మరియు సూచనలు

**పండ్ల తోటలు :**

**మామిడి :**

మామిడి తోటలలో పడి ఉన్న టెంకలను ఏరివేసి, ఫాలిడాల్ పొడి మందును చెట్ల పాదుల్లో కలియబెట్టిలి. కొమ్మ కత్తిరింపులు అయిన వెంటనే కోసిన భాగాలకి విధిగా బోర్డోపేస్టు కాపర్ ఆక్సీక్లోరేడ్ పేస్టు పూయాలి. లీటరు నీటికి 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్, 10 గ్రా. యూరియా 3 గ్రా. జింక్ సల్ఫేట్, 2 గ్రా. బోరాక్స్ కలిపి కత్తిరించిన చెట్లపై స్ప్రే చేయడం వలన కొత్త చిగుళ్ళు తొందరగా ఏర్పడి ఆరోగ్యంగా పెరగడానికి తొడ్పడతాయి. చెట్టు చుట్టూ గాడి చేసి సిఫార్సు చేసిన ఎరువులు వేసి మట్టితో కప్పి నీరు పెట్టవలెను.

**అరటి :**

అరటిలో పచ్చిరొట్ట ఎరువును భూమిలో కలియదున్నాలి. సిఫారసు చేసిన ఎరువులను చెట్టు రెండువైపులా 5-10 సెం.మీ. లోతు గుంతలు తీసి ఎరువులను గుంతలలో వేసి మట్టితో పాటు తేలికపాటి తడి ఇవ్వాలి.

**నిమ్మ :**

నిమ్మలో పచ్చిరొట్ట పైర్లను పెంచి, కలియదున్నాలి. ఎండుపుల్లను కత్తిరించి గజ్జితెగులు నివారణకు 30 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ మరియు 1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ 10 లీ. నీటితో కలిపి చెట్లు బాగా తడిచేటట్లు పిచికారి చేసుకోవాలి. వేరుకుళ్ళు తెగులు నివారణకు చెట్ల పాదులలో 1 శాతం బోర్డాక్స్ మిశ్రమాన్ని పోయాలి. చెట్ల మొదళ్ళకు బోర్డోపేస్టును పూతగా పూయాలి.

**ద్రాక్ష :**

ద్రాక్షలో బూడిద తెగులు మరియు పక్షి కన్ను తెగులు నివారణకు డైఫెన్‌కొనజోల్ 0.6 మి.లీ. మరియు టెబుకోనజోల్ 0.75 మి.లీ. మరియు క్రిసాక్సిమిథైల్ 0.6 మి.లీ. లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి. మజ్జిగ తెగులు నివారణకు ఫెయామిడాన్+మాంకోజెబ్ 2 గ్రా. మరియు ఇప్రోవాలికార్బ్+ప్రొపినెబ్ 3గ్రా. లీటరు నీటికి 10-15 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

**పనస :**

పనసలో తోటలను దున్ని చెట్లకు పాదులు చేయాలి. క్రొత్త తోటలు వేసుకొనుటకలు అనువైన సమయం.

కూరగాయల పంటలు :

**క్యాబేజి, క్యాలీఫ్లవర్ :**

క్యాబేజీ మరియు క్యాలీఫ్లవర్ (స్వల్పకాలిక రకాలు) నారును ఎత్తైన నారుమళ్ళపై పెంచాలి.

**టమాటా, మిరప, ఉల్లి :**

టామాటా, మిరప, ఉల్లి మరియు వంగ నారును ప్రధాన పొలంలో నాటుకోవాలి. పంటన నుంచి రసం పీల్చే పురుగుల నివారణకు 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి లేదా థైయోమిథాక్సామ్ 2 గ్రా 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి. నులి పురుగుల నివారణకు ఎకరానికి 8 కిలోల కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు దుక్కిలో వేయాలి.

**కంద :**

కందను 50 శాతం మొలక వచ్చిన తరువాత నుండి 40 రోజులకు 33 కిలోల నత్రజని 30 కిలోల పొటాష్, ఎరువులు (72 కిలోల యూరియా, 55 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) మొక్కకి రెండువైపులా పంటలలో వేసి మట్టితో కప్పాలి.

**చేమగడ్డ :**

చేమగడ్డలో ఇనుపధాతు లోపం సవరణకు లీటరు నీటికి 5గ్రా. అన్నభేతి, 1 గ్రా నిమ్మఉప్పు ఉండే మోతాదులో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. ఎకరానికి 60 కిలోల యూరియా, 18 కిలోల య్యూరేట్ ఆఫ్ పొటాష్ మొక్కకు రెండు వైపులా గంటలో నింపి మట్టితో కప్పాలి.

**పూల తోటలు :**

**బంతి :**

బంతి నాటుకునేముందు ఎకరాకు 30 కిలోల చొప్పున నత్రజని, భాస్వరం మరియు పొటాష్ నిచ్చే ఎరువులను ఆఖరి దుక్కిలో వేయాలి. నారును 60×45 సెం.మీ. దూరంలో నాటుకోవాలి.

45 రోజుల వయసున్న కనకాంబరం నారు మొక్కలను ప్రధాన పొలంలో 60×45 సెం.మీ. ఎడంలో నాటుకోవాలి.

**చామంతి :**

చామంతి పిలకలు లేదా కొమ్మ కత్తిరింపులు ప్రధాన పొలంలో 30×30 సెం.మీ. దూరంలో ఎకరానికి 40 వేల మొక్కల సాంద్రత ఉండే విధంగా నాటుకోవాలి.

**నేలసంపంగి :**

నేలసంపంగిలో సుమారు 2.5 సెం.మీ. వ్యాసం ఉన్న దుంపలను ఎంపిక చేసి 30×20 సెం.మీ దూరంలో నాటుకోవాలి.

**తోట పంటలు :**

**కొబ్బరి :**

కొబ్బరిలో చెట్టు పళ్ళెములో 2 మీ. వెడల్పుగా కొబ్బరి డొక్కలు, కొబ్బరి పొట్టు, కొబ్బరి ఎండు ఆకులు పరచవలెను. కొబ్బరి తోటలో అంతర పటాలుగా అరటి, కోకో, కంద, చేమ, పసుపు, మిరియం, అనాస మొదలైన పంటలు వేసుకోవచ్చు.

**కర్రపెండలం :**

కర్రపెండలం నారుమళ్ళు తయారు చేసుకోవాలి. ప్రధాన పొలంలో వేరు తొడిగిన ముచ్చెలు నాటుకోవాలి.

**జీడిమామిడి :**

జీడిమామిడి లేత తోటల్లో భూమికి 1 మీటరు ఎత్తు వరకు ఉన్న క్రింది కొమ్మలను కత్తిరించి ఏపుకా వృత్తాకారంలో పెరిగేటట్లు మొక్కను ట్రైనింగ్ చేయాలి. కాపులో ఉన్న జీడి చెట్లకు యూరియా 550 గ్రా. సూపర్ ఫాస్పేట్ 375 గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 125 గ్రా. కలిపి చెట్టు మొదలు నుండి 1 $^{1/2}$ మీటర్ల దూరంలో చెట్టు చుట్టూ 15 సెం.మీ. వెడల్పు మరియు లోతు గాడిలో వేసి మట్టితో కప్పవలయును. ఈ ఎరువులను భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే వేయవలెను. సూక్ష్మ పోషక లోపాలుంటే నీటిలో కరిగే పోషక మిశ్రమాలను 5 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి చెట్టుపై పిచికారి చేసుకోవాలి.

**సుగంధ ద్రవ్య పంటలు :**

**పసుపు :**

పసుపులో మొదటిసారి కలుపు తీసి, నీటి తడిని ఇవ్వాలి. వృద్ధి చేసిన ట్రైకోడెర్మా విరిడి వేయాలి. నాటిన 40 రోజులకు ఎకరాకు 200 కిలోల వేపపిండిని మరియు 50 కిలోల యూరియా వేసి నీరు పెట్టాలి.

**మిరప :**

మిరపలో వైరస్ తెగుళ్ళ ఉధృతి తగ్గించుటకు నారుదశ నుండే రసం పీల్చే పురుగులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. నారుకుళ్ళు తెగులు నివారణకు ముందు జాగ్రత్తగా విత్తిన 9వ రోజు నుండి 15వ రోజు మరియు 21వ రోజు 1 లీటరు నీటికి 3గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ చొప్పున కలిపిన మందు ద్రావణముతో నారుమళ్ళు తడిచేటట్లు పిచికారి చేయాలి.

**ఔషద మరియు సుగంధ పంటలు :**

ఎకరానికి 15000 కలబంద పిలకలను (15-20 సెం.మీ. పొడవు గలవి) నాటుకోవాలి.

**పామరోజా :**

పంటకు ఎకరానికి 20 కిలోల యూరియా పైపాటుగా వేసుకోవాలి. నాట్లు వేసుకోవచ్చును.

**అశ్వగంధ :** ఈ నెలలో కూడా విత్తుకోవచ్చును.

**కోలియాస్ :** ఈ మొక్క నాటుటకు ఆఖరు దుక్కిలో ఎకరాకు 5-6 టన్నుల పశువుల ఎరువు, 20 కిలోల నత్రజని 25కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ వేసుకుని వేరు కొమ్మ కత్తిరింపులను 45×45 సెం.మీ దూరంలో నాటుకోవాలి.

**చేమగడ్డ :**

చేమగడ్డలో మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా కార్బండిజమ్ మందును 1 గ్రా. లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి లేదా మెటలాక్సిల్ ఎమ్.జడ్ 2గ్రా. లీటరు నీటికి కలిపి 20 రోజుల తేడాతో 2 సార్లు పిచికారి చేసి తెగులును అరికట్టవచ్చును.

**ఉల్లి :** ఉల్లి నారును 20 మి.లీ. మలాథియాన్ + 10 గ్రా, కార్బండిజమ్ 10లీ. నీటిలో కలిపిన ద్రావణంలో ముంచి నాటితే చీడపీడల బాధ తగ్గుతుంది.

**పూల తోటలు :**

**గులిబి :**

గులాబి తోటల్లో వచ్చే నల్లమచ్చ మరియు ఆకు తినే పురుగు నివారణకు మచ్చలు ఆశించిన ఆకులను తీసివేసి కార్బండిజమ్ 1 గ్రా. మరియు మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ. కలిపి పిచికారి చేయాలి.

చామంతి : చామంతిలో నీరు నిలువ ఉండకుండా చూడాలి. మట్టిని ఎగదోసి పైపాటుగా ఎరువులను వేయాలి.

**తోట పంటలు :**

**కొబ్బరి :**

కొబ్బరి చెట్టు పై భాగము శుభ్రం చేసుకోవాలి. అవసరమైనచో నీరు పెట్టవలెను. కొబ్బరిపై ఆశించు ఎర్రముక్కు పురగు, మొవ్వ కుళ్ళు మరియు నల్లమచ్చ తెగులు ఉనికిని పరిశీలిస్తూ ఉండాలి.

**కర్రపెండలం :**

కర్రపెండలంలో తెల్లదోమ నివారణకు డైమిథోయేట్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1 గ్రా. లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి 200 లీటర్లు మందు ద్రావణాన్ని పైరుపై పిచికారి చేయాలి.

**తమలపాకు :**

తమలపాకు తోటలకు హెక్టారుకు 50,000 తమలపాకు ఆరోగ్యవంతమైన తల తీగలను (6-8 కణుపులు ఉండేటట్లు) ఎన్నుకొని, తీగలను నాటే ముందు 0.5% బోర్డోమిశ్రమము+250 పి.పి.ఎమ్. స్ట్రెప్టోసైక్లిన్ కలిపిన ద్రావణములో 15-30 ని॥ ముంచి శుద్ధి చేసి నాటుకోవాలి (100×200 సెం.మీ దూరములో)

**సగంధ ద్రవ్య పంటలు :**

**పసుపు :**

పసుసులో ఇనుపధాతు లోప నివారణకు లీటరు నీటికి 5గ్రా. ఫెర్రస్‌సల్ఫేటు లేదా 1 గ్రా. నిమ్మ ఉప్పు కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. తాటాకు మచ్చ తెగులు నివారణకు 2.5 గ్రా మాంకోజెబ్ లేదా 1 గ్రా. కార్బండిజమ్‌తో 0.5 మి.లీ. శాండోవిట్ (జిగురు) కలిపిన ద్రావణాన్ని 15 రోజుల వ్యవధిలో 2-3 సార్లు ఆకులు తడిచేలా పిచికారి చేయాలి. పొగచూడు మరియు 3 మి.లీ. జోలోన్ మరియు 0.5 మి.లీ. జిగురు లీటరు నీటికి కలిపి ఆకులు అడుగు భాగము తడిచేలా పిచికారి చెయ్యాలి.

**మిరప :**

మిరపలో ఆగష్టు రెండవ వారం వరకు ఎకరానికి 2.5 కిలోల చొప్పున విత్తనాన్ని ఎదబెట్టుకోవచ్చు. ఆరువారాల వయస్సు గల నారును ప్రధాన పొలంలో నాటుకోవచ్చు. కొయనోపొరి, ఎండుతెగులు నివారించుటకు 10 లీటర్ల నీటికి 30 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ మరియు 1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ కలిపి పిచికారి చేయాలి.

**ఔషధ మరియు సుగంధ పంటలు :**

**కలబంద :**

కలబందలో ఆకుమచ్చ తెగులు ఆశించకుండా 2 గ్రా. మాంకోజెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

50% పామరోజా మొక్కలు పూత మీద ఉన్నప్పుడు పంటను కోసి, నూనె సేకరించాలి.

**కోలియస్ :** పంటకు ఎకరాకు 20 కిలోల నత్రజనిని నాటిన 30 రోజులకు వేయాలి.

# ఆగష్టు మాసంలో వివిధ ఉద్యాన పంటలలో చేపట్టవలసిన పనులు మరియు సూచనలు

**పండ్ల తోటలు :**

**మామిడి :**

మామిడిలో గూడు కట్టు పురుగు కనిపిస్తే గూళ్ళను నాశనం చేసి క్వినాల్‌ఫాస& 2 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఆకులపై వచ్చే ఆంత్రాక్నోస్ మచ్చులు, ఆకు అంచులు, చివరలు బూడిద రంగు మార్చే పెస్టలోషియా, ఆకులపై వచ్చే కుంకుమ రంగు మచ్చ రోగం ఉధృతిని గమనించి అవసరమైతే 1 శాతం కాపర్ ఆక్సీక్లోరైడ్ పిచికారి చేయాలి.

**అరటి :**

అరటిలో ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే ప్రొపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి 0.5 మి.లీ. జిగురును కలిపి రెండు లేక మూడు సార్లు 20 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

**నిమ్మ :**

నిమ్మలో ఎండుకొమ్మలను కత్తిరించి 1 శాతం బోర్డో మిశ్రమాన్ని పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లేత ఆకులపై పిచికారి చేయాలి. గానోడెర్మా తెగులు నివారణకు 2 మి.లీ. ట్రైడిమార్ఫ్ మందును లీటరు నీటికి కలిపి పాదులను తడపాలి మరియు బంక తెగులు నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి చెట్లపై పిచికారి చేయాలి.

జామ :

జామలో ఎండుతెగులు ఆశించిన చెట్లకు 1 గ్రా. కార్బండజిమ్ లేదా 3 గ్రా కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపిన మందు ద్రావణాన్ని చెట్టు పాదుల్లో పోయాలి. జింకు, మెగ్నీషియం ధాతులోప నివారణకు 2 గ్రా. జింక్ సల్ఫేట్, 2 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ మరియు 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**సపోటా :**

సపోటాలో ఆకుగూడు పురుగు, మొగ్గ తొలిచేపురుగు మరియు గింజ తొలిచే పురుగు నివారణకు 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 2 మి.లీ. మోనోక్రోటోఫాస్ లీటరు నీటకి కలిపి పిచికారి చేయాలి.

**సీతాఫలం :**

సీతాఫలంలో పిండినల్లి నివారణకు 1 మి.లీ. పాస్ఫోమిడాన్ లేదా డైక్లోరోవాస్ లేదా 1 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఆస్ట్రేలియన్ అక్షింతల పురుగు (బదనికలు) తోటలలో వదలాలి. 50 గ్రా. పాలిడాల్ పొడి మందును చెట్టు పాదులో వేయాలి.

**ద్రాక్ష :**

ద్రాక్షలో బూడిద తెగులు నివారణకు వెట్టబుల్ సల్ఫర్ 3.15 గ్రా, 7 రోజుల తర్వాత పెన్‌కొనెజోల్ 0.5 మి.లీ. మరియు 10 రోజుల తర్వాత హెక్సాకొనెజోల్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయల పంటలు :**

క్యాబేజీ మరియు క్యాలీఫ్లవర్ (మధ్యకాలిక రకాల) నారును పోసుకునే సమయం.

**వంగ, బెండ :**

వంగ, బెండ పంటలలో మొవ్వు మరియు కాయతొలుచు పురుగు నివారణకు తలవాల్చిన కొమ్మలను త్రుంచి, పుచ్చు కాయలను ఏరి నాశనం చేయాలి. తరువాత 3.0 మి.లీ. రైనాక్సిఫైర్ లేదా స్పైనోసాడ్ 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**కంద :**

కందను రెండవ పక్షంలో (80 రోజులకు) రెండవ దఫా 33 కిలోల నత్రజని, 33 కిలోల పొటాష్ ఎరువులు (72 కిలోల యూరియా, 55 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. అన్నభేది 5 గ్రా. నిమ్మఉప్పు 1 గ్రా. జింక్ సల్ఫేటు 3 గ్రా. మెగ్నీషియం సల్ఫేటు 3గ్రా., ఎలిగారం (బోరాన్) 3గ్రా. ఒక లీటరు నీటికి కలిపి అవసరాన్ని బట్టి 10 రోజుల వ్యవధిలో 2 నుండి 3 సార్లు పంటపై పిచికారి చేయాలి. వర్షాకాలంలో ఆకుమచ్చ తెగులును గమనించినట్లయితే కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 3 గ్రా చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## సెప్టెంబరు మాసంలో వివిధ ఉద్యాన పంటలలో చేపట్టవలసిన పనులు మరియు సూచనలు

**పండ్ల తోటలు :**

**మామిడి :**

మామిడిలో పాదుల్లో కలుపు లేకుండా చేసుకోవాలి. కాండం తొలుచు పురుగు ఆశించిన బెరడుని, కొమ్మలని తీసివేయాలి. గట్టి ఇనుప తీగను చొప్పించి పురుగులను బయటకులాగి చంపివేసి మిథైల్ పెరాథియాన్ 50 శాతం మందును 1 మి.లీ. లీటరు నీటికి కలిపిన ద్రావణంలో పెట్రోలు లేదా అల్యూమినియం పాస్ఫైడ్ బిళ్ళలను వేసి బంక మట్టితో మూసి వేయాలి. ఆకు మీద వచ్చే ఆంత్రాక్నోస్ మచ్చలు, ఆకు అంచులు, చివరలు బూడిద రంగుకు మార్చే ఆకులపై వచ్చే కుంకుమ రంగు మచ్చ రోగం ఉధృతిని గమనించి అవసరమైతే 1 శాతం మిశ్రమం పిచికారి చేయాలి.

**అరటి :**

అరటిలో తల్లి మొక్క చుట్టూ వచ్చే పిలకలను కోసివేయాలి. వైరస్ తెగులు వ్యాప్తి చేసే పెనుబంక నివారణకు డైమిథోయేట్ లేదా మిథైల్‌డెమటాన్ 2 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి. తేలిక నేలలో వేరు నులిపురుగుల నివారణకు మొక్కకు 25 గ్రా. చొప్పున కార్బోఫ్యూరాన్ చెట్టు మొదలు దగ్గర 10 సెం.మీ. దూరంలో వేసి మట్టితో కప్పి తేలికపాటి తడి ఇవ్వాలి.

**నిమ్మ :**

నిమ్మలో పచ్చిరొట్ట పైర్లను సాగు చేసుకోవాలి. మంగు, నల్లదోమ, బంక తెగులు, కొమ్మ తెగులు, పింక్ తెగుళ్ళు నివారించుకోవాలి.

**జామ :**

జామలో కాయలు పెరిగే దశలో నీటి తడులు ఇవ్వాలి. తొడిమ కుళ్ళు తెగులు నివారణకు బోర్డోమిశ్రమం లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరూడు లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలి.

**దానిమ్మ :**

దానిమ్మలో బాక్టీరియా మచ్చ తెగులు సోకిన కొమ్మలను, తెగుల సోకిన భాగం నుండి రెండు అంగుళాల క్రిందకు 2% సోడియం హైపోక్లోరైడ్ ద్రావణంలో ముంచిన కత్తెరలతో కత్తిరించి కాల్చివేసి, చెట్టు పాదులలో 8-10 కేజీల బ్లీచింగ్ పౌడర్‌ను ఒక ఎకరాకు చల్లాలి. కత్తిరింపులు చేసిన పిదప 1% బోర్డోమిశ్రమం పిచికారి చేయాలి.

**కూరగాయల పంటలు :**

**టమాటా, వంగ బెండ :** ఈ పంటలలో వైరస్ తెగుళ్ళ వ్యాప్తిని అరికట్టేందుకు రసం పీల్చే పురుగులను నివారించాలి.

**క్యారెట్, ముల్లంగి, బీట్ రూట్ :** ఈ పంటలను విత్తుకునే సమయం. ఉల్లి నారు (రబీ పంట కోసం) పోసుకునే సమయం 3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ మందును ఒక కిలో విత్తనానికి పట్టించి శుద్ధి చేయాలి.

**తీగ జాతి :** ఈ కూరగాయలను ఆశించే బూడిద తెగులు నివారణకు కెరాథేన్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కంద :**

కందలో అవసరాన్ని బట్టి నీటి తడి ఇవ్వాలి. దుంపకుళ్ళు తెగులు ఆశించిన మొక్కకి మొదలు చుట్టూ ఉన్న మట్టిని 1% బోర్డో మిశ్రమం లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును నీటికి కలిపిన ద్రావణంతో బాగా తడిపి తెగులును అరికట్టవచ్చు.

చేమ : చేమలో ఆఖరి దఫాగా 35 కిలోల యూరియా, 18 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను మొక్కలకు ఇరువైపులా గుంటలో వేసి కప్పి తేలికపాటి తడి ఇవ్వాలి.

వార్షిక మునగ మొక్కలు 75 సెం.మీ. ఎత్తు పెరిగిన తర్వాత కొనలను త్రుంచి, ప్రక్క కొమ్మలను ఎదిగేలా చేయాలి. గొంగళిపురుగు నివారణకు 3 గ్రా. కార్బరిల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

**పూల తోటలు :**

**చామంతి :** చామంతి నాటిని 30 రోజులకు తుంచి వేయాలి. కలుపు రాకుండా మొక్కల మధ్య ఎండుటాకులు లేదా ఎండుగడ్డిని కప్పాలి.

**శీతాకాలపు బంతి :** దీని సాగుకై మరియు బంతి విత్తనోత్పత్తికూ నారు పోసుకోవాలి.

నేల సంపంగి : నేలసంపంగి (లిల్లీ) తోటలలో 27 కిలోల చొప్పున నత్రజని, భాస్వరం మరియు పొటాష్ నిచ్చే ఎరువులను పైపాటుగా వేయాలి.

**తోట పంటలు :**

**కొబ్బరి :** కొబ్బరిలో కాయ దింపు తీయాలి. కొబ్బరికి ఆశించు ఎర్రముక్కు పురుగు, మొవ్వు కుళ్ళు మరియు నల్లమచ్చ తెగులు ఉనికిని పరిశీలిస్తూ ఉండాలి.

**కర్రపెండలం :** కర్రపెండలంలో కలుపు లేకుండా చేయాలి. పైపాటుగా 3వ దఫా ఎకరానికి 24 కిలోల నత్రజని మరియు పొటాష్ ఎరువులు వేయాలి. ఎర్రనల్లి నివారణకు గంధకం 3 గ్రా. లేదా డైకోపాల్ 5 మి.లీ. లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

**తమలపాకు :** తమలపాకు అవిశ మొక్కల తలలను గిల్లి వేయుటము వలన, కాండము తొలుచు పురుగు గుడ్ల సముదాయమును తొలగించి, బలంగా పెరిగేలా చేయాలి. తమలపాకు తీగనాటుటకు ముందు మోనోక్రోటోఫాస్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి చొప్పున 15 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి. తొలిదశ పొగాకు లద్దె పురుగులు ఆశించిన జిల్లెడ ఆకులను త్రుంచి నాశనము చేయాలి.

**సుగంధ ద్రవ్య పంటలు :**

**పసుపు :**

పసుపు నాటిన 80 రోజులకు ఎకరానికి 50 కిలోల యూరియా, 25 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి. దుంప/కొమ్ము ఈగ ఆశించినట్టయితే ఎకరాకు 100 కిలోల వేపపిండి లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గులికలను మొక్కల మొదలుకు దగ్గరగా వేసి, నీరు అందించాలి.

**మిరప :**

మిరప పొలము చుట్టూ రక్షణ పంటగా రెండు లేదా మూడు వరుసలు మొక్కజొన్న గాని, జొన్న గాని విత్తుకోవాలి. శనగపచ్చ పురుగుకు ఆకర్షణ పంటగా బంతిని మరియు పొగాకు లద్దెపురుగుకు ఆకర్షణ పంటగా ఆముదమును విత్తుకోవాలి. వేరు పురుగు నివారణకు ఎకరానికి 12 కిలోల కార్బోఫ్యూరాన్ లేదా 4 కిలోల ఫోరేట్ 10 జి. గుళికలు భూమిలో తగినంత తేమ ఉన్నపుడు వేసుకోవాలి.

**ధనియాలు :**

ధనియాలలో నేలను 2-3 సార్లు దున్ని తయారుచేసుకోవాలి. హెక్టారుకు 15-20 టన్నుల పశువులు ఎరువు వేసి ఆఖరి దుక్కి చేసుకోవాలి. ఎరువుతో పాటు 20:30:20 కి. నత్రజని, భాస్వరం మరియు పొటాష్ నిచ్చే ఎరువులు వేసుకోవాలి.

**ఔషద మరియు సుగంధ పంటలు :**

తయారూన కలబంద ఆకులను సేకరించుకోవాలి.

50% పామరోజా మొక్కలు పూత మీత ఉన్నపుడు పంటను కోసి, నూనె సేకరించుకోవాలి. కోత తరువాత ఎకరానికి 20 కిలోల యూరియా వేయాలి.

# అక్టోబరు మాసంలో వివిధ ఉద్యాన పంటలలో చేపట్టవలసిన పనులు మరియు సూచనలు

**పండ్ల తోటలు :**

**మామిడి :**

మామిడిని ఆశించే ఆకుమచ్చ, కొమ్మ ఎండు తెగుళ్ళ నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**జామ :**

జామను ఆశించు తెల్లసుడి దోమ నివారణకు 2 మి.లీ. ట్రైజోఫాస్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిండినల్లి నివారణకు అల్లికరెక్కల పురుగు మరియు అక్షింతల పురుగు బదనికలను తోటల్లో విడుదల చేయాలి.

**ద్రాక్ష :**

ద్రాక్ష రకాన్ని అనుసరించి పంట కొరకు కత్తిరింపులు చేయాలి. కత్తిరించిన 48 గంటలలోపు 1.5% హైడ్రోజన్ సైనమైడ్ కణుపులకు పూయాలి.

**సీతాఫలం :**

సీతాఫలంలో ఈగ ఆశించిన తోటలలో మిథైల్ యూజినాల్ ఎరలను ఎకరానికి 4-5 చొప్పున చెట్ల కొమ్మలకు వ్రేలాడదీయాలి.

**అరటి తెల్లచెక్కరకేళీ :**

ఈ రకానికి మూడవ దఫాగా 110 గ్రా. యూరియా, 80గ్రా. మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి.

**పనస :**

పనస మొక్కలు నీటి ఎద్దడిన తట్టుకొనలేవు. కొబట్టి నేలలో తేమను బట్టి నీటి తడులను ఇవ్వాలి.

నిమ్మలో కొత్తగా తోటలు వేసుకొనేవారు మొలకలు నాటుకోవాలి. పచ్చిరొట్ట పైర్లను 50 శాతం పూత దశలో భూమిలో కలియదున్నుకోవాలి.

**కూరగాయల పంటలు :**

**క్యారెట్ :**

క్యారెట్‌ను చిన్న మడులు లేదా బోదెలు చేసి విత్తుకోవాలి. 30 సెం.మీ. దూరంలో బోదెలు తయారు చేసి విత్తనాలు 5 సెం.మీ. దూరంలో విత్తాలి. ఆఖరి దుక్కిలో ఎకరానికి 8-10 టన్నులు బాగా చివికిన పశువుల ఎరువుతో పాటు 16 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ నిచ్చు సూటి ఎరువులు వేయాలి. 20 కిలోల నత్రజని రెండు సమభాగాలుగా చేసి ఒక భాగం ఆఖరి దుక్కిలో మిగతా సగం విత్తిన ఆరు వారాల తరువాత వేయాలి.

**ముల్లంగి :**

ముల్లంగిని 30 సెం.మీ. దూరంలో బోదెల చేసి బోదె మీద 10 సెం.మీ. దూరంలో విత్తనాన్ని ఒక సెం.మీ. లోతులో విత్తాలి. పశువుల ఎరువుతో పాటు 15 కిలోల నత్రజని, భాస్వరం మరియు పొటాష్ ఎరువులను వేయాలి. రెండవ దఫా నత్రజని విత్తిన 25 రోజులకు వేసి మట్టిని ఎగద్రోయలి.

**బీట్‌రూట్ :**

బీట్‌రూట్ ను వరుసల మధ్య 45 సెం.మీ. మరియు మొక్క మొక్కకి మధ్య 8-10 సెం.మీ. దూరం ఉండేటట్లు విత్తుకోవాలి.

**కంద :**

కందలో ఆఖరి దఫాగా 33 కిలోల నత్రజని మరియు పొటాష్ ను మొక్కలకు రెండువైపులా గుంటలలో వేసి మట్టి కప్పి తేలికపాటి తడి ఇవ్వాలి.

**పెండలం :**

పెండలంలో ఆంత్రక్నోస్ ఆకుమచ్చ తెగులు ఆశించినపుడు 3 గ్రా. మాంకోజెబ్ అనే మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. తెల్లదోమల ద్వారా వ్యాప్తి చెందే మొజాయిక్ తెగులు ఆశించినపుడు డైమిథోయేట్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా/లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

**చేమ గడ్డి :**

చేమగడ్డికి పేనుబంక నివారణకు డైమిథోయేట్ లేదా మెటాసిస్టాక్స్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి ఆకులపైన క్రింది భాగాలు పూర్తిగా తడిచేటట్టు పిచికారి చేయాలి.

**ఉల్లి :**

ఉల్లిలో ఆకులపై ఊదారంగు మచ్చలు ఏర్పడి, ఎండిపోయినట్లయితే క్లోరథలోనిల్ 2.5 గ్రా. లేదా మాంకోజెబ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పూల తోటలు :**

**గులాబి :**

గులాబిలో కొమ్మలను కత్తిరించిన వెంటనే బోర్డోమిశ్రమాన్ని/బ్లైటాక్స్ పేస్టును పూయాలి.

**చామంతి :**

చామంతిలో తామర పురుగుల నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ మరియు నల్లమచ్చ నివారణకు 3 గ్రా. లీటరు నీటికి మాంకోజెబ్ పిచికారి చేయాలి.

**బంతి :**

బంతిలో ఆకుమచ్చ నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా కార్బండజిమ్ 1 గ్రా. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**తోట పంటలు :**

కొబ్బరి : కొబ్బరి చెట్ల చుట్టూ 2 మీ. దూరం మరియు 25 సెం.మీ. లోతు పళ్లాలు చేసుకొని సిఫిరసు చేయబడిన రసాయన ఎరువులు సగం మోతాదు అనగా 1/2 కిలో యూరియా, 1 కిలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 1 1/2 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఒక చెట్టుకు చొప్పున వేయవలెను.

**తమలపాకు :**

తమలపాకు తీగనాటిన తరువాత పొగాకు లద్దె పురుగును గమనించినట్లయితే వేప సంబంధమయిన క్రిమిసంహారక మందులను 5 మి.లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి తమలపాకు తీగలపై పిచికారి చేయాలి.

కర్రపెండలం : కర్రపెండలం నీటి సౌకర్యం లేనిచోట 1% యూరియా మరియు మ్యూరేట్ ఆఫ్ పొటాష్ లేదా పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని పైరుపై పిచికారి చేయాలి.

**సుగంధ ద్రవ్య పంటలు :**

**పసుపు :** పసుపులో దుంపకుళ్ళు తెగులు సోకిన మొక్కల చుట్టూ లీటరు నీటికి 1 గ్రా. మెటలాక్సిల్ మరియు మాంకోజెబ్ కలిపిన మందు ద్రావణాన్ని చెట్టు పాదల దగ్గర తడిచేలా పోయాలి.

**మిరప :** మిరపలో రసం పీల్చే పురుగులైన తామర పురుగులు మరియు పేనుబంక పురుగుల నివారణకు ఎరువులతో పాటు ఫిప్రోనిల్ 0.3 జి గుళికలు ఎకరానికి 8 కిలోల చొప్పున భూమిలో తేమ ఉన్నపుడు గొర్రుతో ఎదబెట్టాలి. పూత పురుగు ఆశించినట్లయితే మొదట ట్రైజోఫాస్ 1.25 మి.లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసి, వారం రోజుల తరువాత క్లోరిపైరిపాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసి ఈ పురుగును నివారించుకోవచ్చు.

అల్లము : అల్లములో డైమిథోయేట్ 167 మి.లీ./100 లీ. నీరుతో పిచికారి చేసి కాండము తొలుచు పురుగును నివారించుకోవాలి. దుంపకుళ్ళు సోకిన మొక్కలను తీసివేసి నాశనం చేసి, రిడోమిల్ 1 గ్రా. /లీ. లేదా కాపర్ ఆక్సీక్లోరూడ్ 3గ్రా./లీటరు నీటికి కలిపి నేలంతా తడిచేలి పోయాలి.

**ధనియాలు :**

ధనియాలు హెక్టారుకి 15-20 కి. విత్తనము, వరుసలలో 30 సెం.మీ. దూరం పాటించి వెదజల్లుకోవాలి.

**ఔషధ మరియు సుగంధ పంటలు :**

**నిమ్మగడ్డి, సిట్రోనెల్ల మరియు పామరోజా** పంటలలో కోతను కొనసాగించాలి.

**దవనం** విత్తనాన్ని కాప్టాన్‌తో (2గ్రా./ కిలో విత్తనానికి) శుద్ధి చేసి 500-600 గ్రా. 10 రెట్లు ఇసుకతో కలిపి, ఒక రోజు నానబెట్టిన తరువాత 48 గంటలపాటు తడి గుడ్డలోనే ఉంచి మొలక వచ్చాక నారుమళ్ళలో చల్లుకోవాలి.

## నవంబరు మాసంలో వివిధ ఉద్యాన పంటలలో చేపట్టవలసిన పనులు మరియు సూచనలు

**పండ్ల తోటలు :**

**మామిడి :**

మామిడి తోటలను నీటి ఎద్దడికి గురిచేయుట వలన చెట్లు పూత దశకు చేరుకుంటాయి. చెట్లకు చెదలు ఉన్నట్లయితే వాటిని దులిపి క్లోరిఫైరిఫాస్ టిసి 20% ఇసి (1లీటరు మందు 19 లీటర్ల నీరు చొప్పున కలిపి) చెట్టు కాండం మొదలులో నేల బాగా తడిచేటట్లు పోయాలి. అదే ద్రావణమును కాండము 1 మీటరు ఎత్తు వరకూ పూతలాగా పూయాలి.

**కర్పూర, చెక్కరకేళీ, బొంత, పచ్చ అరటి** రకాలకు మూడవదఫా ఎరువులు వేసి తేలికపాటి తడి ఇవ్వాలి. పొటాష్ ధాతు లోపం వలనాకులు పండుబారటం గమనించినట్లయితే 5 గ్రా. సల్ఫేట్ ఆఫ్ పొటాష్‌ను లీటరు నీటికి కలిపి 7-10 రోజుల తేడాతో 2-3 సార్లు పిచికారి చేయాలి.

పండు ఈగ ఆశించే **జామ** తోటల్లో మి.లీ. మలాథియాన్ మరియు 2 మి.లీ. మిథైల్ యూజినాల్ లీటరు నీటికి కలిపిన ఎర్ర ద్రావణాన్ని ప్లాస్టిక్ పళ్ళాల్లో (200 మి.లీ.) పోసి చెట్ల కొమ్మలకు ఎకరానికి 4-5 వరకు వ్రేలాడదీయాలి. తీవ్రత ఎక్కువగా ఉన్నట్లయితే 2 మి.లీ. మలాథియాన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ద్రాక్ష**కు పూగుత్తులు పొడవు పెరగడానికి జిబ్బరిల్లిక్ ఆమ్లము 10 పిపియమ్ రెండు పర్యాయములు పిచికారి చేయవలెను. పూగుత్తిలోని పువ్వులు విప్పుకున్న దశలో జిబ్బరిల్లిక్ ఆమ్లము 15 పిపియమ్‌లో ముంచవలెను. కత్తిరించిన 35వ రోజు క్రిసాక్సిమ్ మిథైల్ 0.6 మ.లీ./లీ. 45వ రోజు పెనామిడాన్+మాంకోజెబ్ 2 గ్రా./లీ. 55 వ రోజు అజాక్సిస్ట్రోబిన్ 0.5 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసిన ఎడల పక్షికన్ను తెగులను నివారించవచ్చు.

**దానిమ్మ** లో పంట నాశించు కాయతొలుచు పురుగు నివారణకు లీటరు నీటికి 3 గ్రా. కార్బరిల్ లేదా 2.5 మి.లీ. క్లోరిఫైరిఫాస్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయల పంటలు:**

పాలిథీన్ సంచులలో పెంచిన **కరివేపాకు** మొక్కలను (3 నెలల వయస్సువి) ప్రధాన పొలంలో నాటుకోవాలి.

**క్యాబేజీ మరియు క్యాలీఫ్లవర్** పంటలలో పేనుబంక నివారణకు మలాథియాన్ లేదా డైమిథోయేట్ లేదా మిథైల్ డెమటాన్ 2 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ఫ్రెంచి చిక్కుడు** ను ఆశించే తుప్పు తెగులు నివారణకు 3 గ్రా. మాంకోజెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**చేమగడ్డ** లో పేనుబంక ఆశించనట్లయితే డైమిథోయేట్ లేదా మెటాసిస్టాక్స్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి ఆకులపైన క్రిందా భాగాలు పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

**కంద**లో తవ్వకానికి ఒక నెల ముందుగా సల్ఫేట్ ఆఫ్ పొటాష్‌ను 5 గ్రా. లీటరు నీటికి కలిపి పంటపై ఒకటి లేదా రెండుసార్లు పిచికారి చేసినట్లయితే దుంప బాగా ఊరి, తూకం రావడానికి దోహదపడుతుంది.

**ఉల్లి** రబీ పంటకు మొదటి వారంలో నారు పోసుకోవాలి. నాటిన 100 మరియు 110 రోజులకు కార్బండిజమ్ 1 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకుంటే గడ్డ కుళ్ళు చాలావరకు తగ్గుతుంది.

**పూల తోటలు :**

**గులాబిలో** బూడిద తెగులు నివారణ 1 గ్రా. కారథేన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**చామంతిలో** పూర్తిగా విచ్చుకున్న పూలను తెంపి మార్కెట్‌కు తరలించాలి. రసంపీల్చే పురుగుల నివారణకు 1 గ్రా. అసిఫేట్ లేదా డైమిథోయేట్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**బంతిలో** ప్రధాన కొమ్మల చివర్ల తుంచి పైపాటుగా సిఫారసు చేసిన ఎరువులను వేయాలి.

**నేల సంపంగికి** రెండవ దఫాగా 20 కిలోల నత్రజని ఎరువును దుంపలు నాటిని 30 రోజులకు వేసుకోవాలి.

**మల్లెలో** కొమ్మలు కత్తిరించి, ఆకులు దూసి నీరు కట్టుట ఆపివేయాలి.

**తోట పంటలు :**

**కొబ్బరిలో** అక్టోబర్‌లో ఎరువులు వేయనట్లయితే, అక్టోబర్‌లో చెప్పిన విధముగా ఎరువులు వేయవలెను. అవసరమయినచో నీరు పెట్టవలెను.

**తమలపాకులో** చిగురించిన తీగలు పెరగడానికి వీలుగా జమ్ముతో అవిశ మొక్కలకు కట్టి ప్రాకించాలి. వేగంగా వీచే గాలులకు అవిశ మొక్కలు పడిపోకుండా వీటిని ఒకదానికొకటి తాడుతో కట్టి సాలు చివర నాటిన వెదురు గడలకు కట్టాలి. ఫైటాఫ్తరా తెగులు నివారణకు ఒక శాతం బోర్డో మిశ్రమాన్ని పాదుల్లో నేల పూర్తిగా తడిచేలా ఒక నిలువు మీటరుకు ఒక లీటరు చొప్పున పోయాలి.

**జీడిమామిడిలో** కాండం మరియు వేరు తొలుచు పురుగు నివారణకు చెట్ల కాండం మొదలు మరియు భూమిపై కనబడే వ్రేళ్లను సన్నని ఇనుప వైరుతో బ్రష్‌తో బాగా రుద్ది, ఆ తరువాత వేపనూనె 50 మి.లీ./లీటరు నీటికి కలిపి బాగా తడిచేలా పిచికారి చేయాలి లేదా పూడ పూయాలి.

**సుగంధ ద్రవ్య పంటలు :**

**పసుపు** నాటిన 120 రోజులకు ఎకరానికి 50 కిలోల యూరియా, 25 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేయాలి. ఆకుమచ్చ తెగులు లక్షణాలు కనిపించినట్లయితే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 గ్రా. కార్బండిజమ్ తో పాటు 1 గ్రా ప్రొపికొనజోల్ మరియు 0.5 గ్రా. జిగురు ద్రావణం కలిపి 15 రోజుల వ్యవధిలో 2-3 సార్లు ఆకులు బాగా తడిచేటట్లు పిచికారి చెయ్యాలి.

**మిరపలో** పంటను ఎప్పటికపుడు గమనించి వైరస్ సోకిన మొక్కలను పీకి కాల్చివేయాలి. అవసరాన్ని బట్టి నల్లరేగడి నేలల్లో 20-25 రోజుల కొకసారి, ఎర్రనేలల్లో 10-15 రోజులకొకసారి నీటి తడులు ఇవ్వాలి.

**ధనియాలను** మొదటి పక్షములో మొక్కలు పలుచన చేసుకుని మొక్కల మధ్య 5-10 సెం.మీ ఎడమ ఉండేట్లు చూసుకోవాలి. ఒకసారి కలుపు తీయాలి. మొక్కలు పలుచన చేశాక నీరు కట్టుకోవాలి. పై పాటుగా హెక్టారుకు 20 కి. నత్రజని వేయాలి.

**అల్లంలో** పక్వదశను బట్టి ఎంపిక చేసుకున్న మొక్కలనుండి దుంపలను సేకరించి విత్తనము కొరకు నిలువ చేసుకోవాలి.

**ఔషద మరియు సుగంధ పంటలు :**

**నిమ్మగడ్డి, సిట్రోనెల్లలో** పూలకాడలు ఎప్పటికప్పుడు తొలగించాలి.

**దవనం** పంట నాటుకోవచ్చు. ఎకరానికి 30 కిలోల యూరియా వేయాలి. జిబ్బరిల్లిక్ ఆమ్లము 50-100 పి.పి.యమ్. ద్రావణం పిచికారి చేసినట్లయితే పైరు బాగా పెరుగుతుంది.

# డిశంబరు మాసంలో వివిధ ఉద్యాన పంటలలో
# చేపట్టవలసిన పనులు మరియు సూచనలు

**పండ్ల తోటలు :**

**మామిడి :**

మామిడిని ఆశించే తేనె మంచు పురుగు, పిండినల్లి, పొలుసు పురుగులు మరియు బూడిద తెగులు నివారణకు 3 గ్రా. కార్బరిల్ లేదా 1 మి.లీ. డైక్లోరోవాస్‌కు 2 మి.లీ. హెక్సాకొనజోల్ మరియు 2.5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి ఆకులు కొమ్మలు, రెమ్మలు, కాండము మరియు మొదలు తడిచేలి పిచికారి చేయాలి.

**అరటి** తోటలలో వేరు నులిపురుగులు కనుక ఆశించినట్లయితే మొక్కకు 40 గ్రా. కార్బోఫ్యూరాన్ గుళికలు మొక్క మొదలు దగ్గర 10 సెం.మీ. లోతులో వేసి మట్టితో కప్పి తేలికపాటి తడి ఇవ్వాలి. తెల్లచెక్కరకేళీ రకానికి నలుగవ దఫా ఎరువుల వేయాలి.

**నిమ్మ**లో పచ్చిరొట్ల పైర్లను 50 శాతం పూత దశలో చెట్ల పాదుల్లో వేసుకుని మట్టితో  కప్పాలి. కలుపు యాజమాన్యం చేపట్టాలి. నల్లి మరియు నల్లదోమను నివారించుకోవాలి.

**ద్రాక్ష** పంటకు సిఫార్సు చేసిన ఎరువులలో నత్రజని 20 శాతం (85 కిలోల యూరియా/హె. పొటాష్ 20 శాతం (135 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్/హె.) వేసుకోవాలి. ద్రాక్ష పిందెలు 3-4 మి.మి. పరిమాణము వచ్చినపుడు జిబ్బరిల్లిక్ ఆమ్లము 40 పిపియమ్+సిపిపియు 2 పిపియమ్ గాఢత ద్రావణములో ద్రాక్ష గుత్తిని ముంచవలెను.

**కూరగాయల పంటలు :**

కూరగాయల పంటలనాశించే బూడిద తెగులు నివారణకు 1 మి.లీ. కెరాథేన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**క్యాబేజీ మరియు క్యాలీఫ్లవర్** పంటలనాశించే డైమండ్ బ్యాక్‌మాత్ నివారణకు వారానికి ఒకసారి చొప్పున ఎన్.పి.వి. వైరస్ ద్రావణం (250 యల్.ఇ. 200 లీటర్ల నీటికి కలిపి) నాలుగు సార్లు పిచికారి చేయాలి. ఆవాల పంటను ఆకర్షణ పంటగా వేసుకోవాలి. లద్దె పురుగుల నివారణకు విషపు ఎరలను తయారుచేసి సాయంత్రపు వేళలో పొలములో చల్లాలి.

**చేమగడ్డ/కంద** పక్వానికి వచ్చిన పంటను త్రవ్వి పలుచగా ఆరబెట్టాలి. తరువాత మార్కెట్టు చేసుకోవాలి. విత్తన దుంపలు తవ్విన 4-5 రోజుల తర్వాత దుంపలై కాపర్ ఆక్సీక్లోరూడ్ 30 గ్రా. మరియు స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 1గ్రా./10 లీటర్లు నీటిలో కలిపిన మందు ద్రావణాన్ని పూర్తిగా తడిచేలా పిచికారి చేసి నీడలో ఆరబెట్టాలి. తరువాత దుంపలను గాలి, వెలుతురు ఉండే పొడి ప్రదేశములో నిల్వ చేయాలి.

**పూల తోటలు:**

మల్లె తోటలో మొక్కలను దూసి, ఎరువులు వేసి నీటి తడులు ఇవ్వాలి. ప్రతి మొక్కకు 90 గ్రా. నత్రజని, 120 గ్రా. భాస్వరం మరియు 240 గ్రా. పొటాష్ ఎరువులను రెండు నెలలకు ఒక్కసారి నాలుగుసార్లు ఇచ్చినట్లయితే పూలు త్వరగా రావడానికి అవకాశం ఉంది.

**తోట పంటలు :**

**కొబ్బరి** చెట్టు పై భాగమును శుభ్రం చేయాలి. 10-15 రోజులకొకసారి చెట్టుకు నీరు పెట్టాలి.

**తమలపాకు** తీగలను అవిశ మొక్కలకు కట్టి పాకించాలి. ఫైటాఫ్తరా తెగులు నివారణకు 1 శాతం బోర్డో మిశ్రమాన్ని పాదుల్లో నేల పూర్తిగా తడిచేలా పోయాలి. తెల్లనల్లి నివారణకు నీటిలో కరుగు గంధకము పొడిని ఒక లీటరు నీటికి 3 గ్రా. వంతున కలిపి పిచికారి చేయాలి.

**జీడిమామిడి** క్రొత్త చిగురు వచ్చేటపుడు మొదటి దఫాగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లీటరు నీటిని కలిపి పిచికారి చేసుకోవాలి.

**సుగంధద్రవ్య పంటలు :**

**పసుపు** దుంపలు పక్వానికి వచ్చే సమయంలో ఎక్కువ నీటి తడులు ఇవ్వాలి. దుంపకుళ్లు ఆశించినపుడు నీటి తుడుల మధ్య వ్యవధి పెంచాలి.

**మిరప**ను పేనుబంక నివారణకు డైమిథోయేట్ 2 మి.లీ. లేదా ఎసిపేట్ 1.5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. 5 శాతము వేపగింజల కషాయము పిచికారి చేసి తెల్ల దోమను నివారించుకోవచ్చు. దీనిని పురుగు మందులతో కూడా కలిపి వాడుకొనవచ్చును. తెల్లదోమ నివారణకు లీటరు నీటికి ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ట్రైజోఫాస్ 1.25 మి.లీ. లేదా ఎసిటామిప్రిడ్ 0.3 గ్రా. లేదా థయోమిథాక్సమ్ 0.2 గ్రా. లేదా డైఫిన్‌థురాన్ 1.5 గ్రా మందులు మార్చిమార్చి పిచికారి చేయాలి. ఎక్కడైనా ఎండు తెగులు ఆశించినట్లయితే, తెగులు వ్యాప్తిని అరికట్టడానికి లీటరు నీటికి 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరూడ్ కలిపి మొక్కల మొదళ్ళలో పోయాలి. ఎకరానికి 2 కిలోల ట్రైకోడెర్మా విరిడి ఫార్ములాషీన్‌ను 90 కిలోల పశువుల ఎరువు మరియు 10 కిలోల వేపపిండి మిశ్రమానికి కలిపి వేయాలి.

**ధనియాల**లో రెండవసారి కలుపు తీయాలి. నీరు కట్టాలి. రెండవ పైపాటుగా హెక్టారుకు 20కి. నత్రజని వేయాలి. బూడిద తెగులు నివారణకు హెక్టారుకు 25కి. గంధకం పొడిని ఉదయం వేళలో చల్లుకోవాలి.

**ఔషద మరియు సుగంధ పంటలు :**

**అశ్వగంధ** పంట సేకరణను మొదలు పెట్టాలి.

తయారైన **కలబంద** ఆకులను సేకరించాలి.

**నిమ్మగడ్డి మరియు సిట్రొనెల్ల** కొతను కొనసాగించి నూనె తీయాలి. ఎకరానికి 25 కిలోల యూరియాను వేయాలి.

**పామరోజా ఆకు,** పూల కాడలు సేకరించి నూనె తీయాలి. ఎకరానికి 30 కిలోల యూరియా వేయాలి.